# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక:75 గురువారం 04 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




# శంకుస్థాపన చేశాం- మేమే ప్రారంభిస్తాం

**విజయనగరం :**

2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ.4,592 కోట్ల వ్యయంతో భోగాపురంలో నిర్మించతలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయానికి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన జగన్ ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఉత్తరాంధ్రలో వచ్చి స్థిరపడేలా అభివృద్ధి జరగబోతోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు మూడేళ్లలో పూర్తై విమానాలు ఎగిరే పరిస్థితి వస్తుంది. ఇవాళ ఇక్కడ పునాది రాయి వేశాం.. మళ్లీ 2026లో మళ్లీ ఇక్కడికే వచ్చి ఇదే ప్రాజెక్టును ప్రారంభించబోతున్నాం. ప్రజల దీవెనలు ఉన్నంత వరకు ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఎవరూ ఏం చేయలేరన్నారు. భోగాపురంపై టీడీపీ హయాంలోనే ప్రక్రియ పూర్తై ఉంటే పనులు ఎందుకు సాగలేదని ప్రశ్నించారు జగన్. కోర్టుల్లో కేసులను పరిష్కరించుకుంటూ వచ్చామన్నారు. భూసేకరణ పూర్తి చేశామన్నారు. అన్ని అనుమతులు తీసుకొచ్చామని తెలిపారు. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ఈ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఇవన్నీ కాకుండానే ఎన్నికలకు రెండు మూడు నెలల ముందు మాత్రమే టెంకాయ కొట్టి వెళ్లిపోయారని చంద్రబాబును ఎద్దేవా చేశారు. మళ్లీ ఏ మాత్రం సిగ్గులేకుండా గతంలోనే శంకుస్థాపన చేశామని చెప్పుకోవడం దారుణమైన రాజకీయాలు ప్రపంచంలోనే ఎక్కడా ఉండబోవన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు జగన్. 24 నెలల నుంచి 30 నెలల్లోపే పూర్తి అవుతుందని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయానికి అనుమతులు మంజూరు చేసిన ప్రధానికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలను పునరావాస గ్రామాలకు తరలించామన్నారు. 80 కోట్లతో గేటెడ్ కమ్యూనిటీ తరహాలో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇవన్నీ నాలుగేళ్లలో

02

# రైతన్నలకు భరోసా ఇవ్వండి

**టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**

**మంగళగిరి**



అకాలు వర్షాలు, పంటనష్టంపై పార్టీ ముఖ్యనేతలతో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

రాష్ట్రంలో కురుస్తన్న అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నా వారికి అండగా నిలవడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. పార్టీ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో అకాలు వర్షాలు, పంట నష్టం, రైతులను ఆదుకోవడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కష్టాల్లో ఉన్న అన్నదాతలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 4,5 తేదీలలో ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించి రైతులకు భరోసా ఇవ్వనున్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలపై ముందస్తు సమాచారం, తగు ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోవడంతో రైతులు ఎక్కువగా నష్టపోయారు. ఏప్రిల్ 23 నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని వారిని కనీసం పరామర్శించిన దాఖలాలు లేవని అన్నారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే.. స్వయంగా సీఎంగా ఉన్న నేను, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను పరామర్శించడంతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా నిలవడం జరిగింది.

02



# వరి కోతలు ఆపండి

**రైతులకు సీఎం కేసీఆర్ సూచన,**

**హైదరాబాద్ :**

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలకు పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లింది. ఈ క్రమంలోనే తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం కేసీఆర్ భరోసానిచ్చారు. మామూలు వరి ధాన్యానికి చెల్లించినట్లుగానే తడిసిన ధాన్యానికి కూడా ధర చెల్లిస్తామని వివరించారు. వ్యవసాయాన్ని కాపాడుతూ... కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. యాసంగి వరి ధాన్యం

02

# జగన్ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట

**న్యూఢిల్లీ :**



గత ప్రభుత్వ అవినీతిపై ఏర్పాటు చేసిన 'సిట్'పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు ఊరట లభించింది. సిట్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని గ్రీన్ సిగ్నల్ వచ్చింది. తాజాగా ఈ అంశంపై బుధవారం విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఆర్. షా నేతృత్వంలోని 'సుప్రీంకోర్ట్' ధర్మాసనం.. 'స్టే' విధిస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ క్రమంలో హైకోర్టు తప్పుగా అన్వయించుకుందని ఆ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేకాక హైకోర్టు తీర్పును, తీరును తప్పుబట్టి హైకోర్టు వెర్డిక్ట్‌ని రద్దు చేసింది.కాగా, గత ప్రభుత్వ కాలంలో తీసుకున్న నిర్ణయాలపై దర్యాప్తు కోసం ప్రస్తుతం ఉన్న ఏపీ సర్కార్ 'సిట్'ని ఏర్పాటు చేసింది. అయితే దీన్ని వర్ల రామయ్య, ఆలపాటి రాజా వంటి పలువురు టీడీపీ నేతలు హైకోర్టులో సవాలు చేయగా.. విచారణ జరిపిన సదరు న్యాయస్థానం 'సిట్'పై స్టే విధించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది ఏపీ ప్రభుత్వం. ఈ సిట్ ఏర్పాటుపై హైకోర్టు స్టే ఇచ్చింది. దీన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీన్ని విచారించిన జస్టిస్ ఎం. ఆర్. షా నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో ప్రజాధనం దుర్వినియోగం, వృథా, దురుద్దేశం వంటి అంశాలపై దర్యాప్తు చేస్తే తప్పేంటి విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష జరపొద్దని అంటే వంద శాతం ఇమ్యూనిటీ ఇచ్చినట్టు కాదా అని ప్రశ్నించింది. ప్రాథమిక దశలోనే దర్యాప్తును అడ్డుకోవడం కరెక్టు కాదని చెప్పింది సుప్రీంకోర్టు. ఈ నేపథ్యంలో ఏపి ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై బుధవారం ఉదయం 10:30 గంటలకు విచారణ చేపట్టిన సుప్రీ కోర్టు స్టేని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

# 9న హైదరాబాద్ లో జీరో షాడో డే

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లో ఈనెల 9వ తేదీన అద్భుతం ఆవిష్కృతం కానుంది. మధ్యాహ్నం 12.12 గంటలకు రెండు నిమిషాల పాటు నీడ కనిపించదని.. అది జీరో షాడో డే అని బీఎం బిర్లా సైన్స్ సెంటర్ టెక్నికల్ అధికారి ఎన్. హరిబాబు శర్మ తెలిపారు. ఆ సమయంలో భాగ్యనగరంలో సూర్య కిరణాలు నిట్టనిలువుగా పడతాయని చెప్పారు. అప్పుడు ఎండలో 90 డిగ్రీల కోణంలో ఉంచిన ఏ వస్తువు నీడ కూడా రెండు నిమిషాల పాటు కనిపిందన్నారు. 12.12 నుంచి 12.14 వరకు మీరు ఈ విషయాన్ని

02



# టోల్ గేట్ వసూళ్లలో రికార్డు

**న్యూఢిల్లీ :**

భారతదేశంలో టోల్ గేట్ వసూళ్లు రోజురోజుకు రికార్డులు సృష్టిస్తున్నాయి. మంగళవారం విడుదల చేసిన డేటా ప్రకారం, ఫాస్టాగ్ నుంచి వచ్చిన ఆదాయం గత నెల 29న రికార్డు స్థాయిలో రూ. 193.15 కోట్లకు చేరుకుంది. ఆ ఒక్కరోజులోనే 1.16 కోట్ల లావాదేవీలు జరిగాయి. 2021 ఫిబ్రవరిలో, నాలుగు చక్రాలు కంటే ఎక్కువున్న ప్రతి

02



# శంకుస్థాపన చేశాం- మేమే ప్రారంభిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేసినట్టు తెలిపారు. అల్లూరి జన్మించిన పౌరుషాల గడ్డ ఉత్తరాంధ్ర కోసం ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఆయన పేరుతో ఓ జిల్లా ఏర్పాటు చేశామన్నారు. ఆరు జిల్లాలుగా చేసి కలెక్టర్లను నియమించామన్నారు. ఉత్తారంధ్రలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను నిర్మించామన్నారు. త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. దశాబ్దాలుగా ఈ సమస్య ఉన్నా ఏ ఒక్కరూ చిత్తశుద్ధి చూపలేదన్నారు. ఆ సమస్య లేకుండా చేయాలని... ఇచ్ఛాపురం, పలాసకు హిరమండలం నుంచి తాగునీరు సరఫరా చేయబోతున్నామన్నారు. 700 కోట్ల రూపాయలతో చేపట్టే పైప్ లైన్ ప్రాజెక్టును ఈ జూన్‌లో శ్రీకాకుళం ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు బాగా చదవాలని ఆలోచించి... కురుపాం ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ, పాడేరులో ట్రైబల్ మెడికల్ కాలేజీ పనులు చేపట్టాం. పార్వతీపురంలో మరో మెడికల్ కాలేజీ పనులు, నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ పనులు వేగంగా సాగుతున్నాయి. విజయనగరం మెడికల్ కాలేజీ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీలు, ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ కడుతున్నామన్నారు. ఈ మధ్య కాలంలోనే మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేశామన్నారు. మరో మూడేళ్లలోనే అది పూర్తి కానుందన్నారు. ఇవాళ భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపన చేశామన్నారు. ఆరులైన్ల రహదారి కోసం మరో నాలుగు నెలల్లో శంకుస్థాపన చేస్తున్నట్టు చెప్పారు. వీటన్నింటికి మించి పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సెప్టెంబర్ నుంచి విశాఖలోనే కాపురం ఉండబోతున్నట్టు చెప్పారు జగన్. రాష్ట్రంలో ఏ ప్రాంతం తీసుకున్న ఏ గ్రామం తీసుకున్నా కూడా ఏ ఇంటిని తీసుకున్నా, ఏ కుటుంబాన్ని తీసుకున్నా కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. పేదలకు మంచి జరగాలని, పేద మధ్య తరగతి వర్గాలకు అండగా నిలబడాలని అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. ఈ 47 నెలల కాలంలో 2 లక్షల 10వేల కోట్ల రూపాయలు నేరుగా బటన్ నొక్కుతుంటే మహిళల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. గతాన్ని ఇప్పటికీ మధ్య తేడా గమనించాలని కోరారు జగన్. ఈ రాష్ట్రంలోని కోటీ యాభై లక్షల కుటుంబాలను పరామర్శించి ఈ పథకాలు అందాయా అని అడగ?గలను అన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓటు వేసిన వారిని కూడా అదే ఆప్యాయతతో అడగ?గలను అన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలన కంటే మంచి జరిగిందని భావిస్తేనే తోడుగా నిలబడాలని నిజాయితీగా అడగ్గలుగుతున్నామన్నారు. ఏ సమాజిక వర్గాన్ని తీసుకున్నా ఇదే మాటను అడుగుతున్నాం. బడులకు వెళ్లే చిన్నారులను, మహిళలను, ముసలి వాళ్లను కూడా అదే అడుగుతున్నాం అన్నారు. తోడుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.మేనిఫెస్టో అంటే బుక్‌లు కొట్టి ఎన్నికల తర్వాత చెత్త బుట్టలో వేసే విధానం కాదన్నారు. 98.5 శాతం మేనిఫెస్ట్‌లో చెప్పినవి అమలు చేసి ఓ మతగ్రంథంగా భావించాం కాబట్టే తోడుగా నిలబడండీ అని చెప్పి అడుగుతున్నామన్నారు. ఇదే మాటను చంద్రబాబు అడగ్గలరా అని ప్రశ్నించారు. ప్రజలకు మొహం చూపించగలరా అని నిలదీశారు. 1995లో అధికారం కోసం మామను వెన్నుపోటు పొడిచి... ఇదే చంద్రబాబు వల్ల ఈ 28 ఏళ్లలో మీ కుటుంబానికి జరిగిన మంచి ఏంటో చెప్పడానికి ఏమీ లేదన్నారు. 2019లో వచ్చిన జగన్ సీఎం అయ్యాక మీ కుటుంబానికి జరిగిన మంచి ఏంటో చెప్పగలుగుతున్నారన్నారు. ఏ మంచి చేయని చంద్రబాబుకు ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, వీళ్లకు ఓ దత్తపుత్రుడు తోడుగా ఉంటున్నారు. మరీ వీళ్లు ఎందుకు మద్దతు ఇస్తున్నారంటే... గతంలో ఇదే చంద్రబాబు హయాంలో బటన్స్ లేవు నొక్కేది లేదన్నారు. దోచుకో పంచుకో, తినుకో అన్నట్టు ఈ గజదొంగల ముఠా రాష్ట్రాన్ని దోచేశారన్నారు. అందుకే ఏం చేయని చంద్రబాబుకు వీళ్లంతా తోడుగా ఉన్నారని విమర్శించారు. జగన్ నమ్ముకున్నది దేవుడి దయ, ప్రజలను మాత్రమే అన్నారు. చంద్రబాబు మాత్రం ఎల్లో మీడియాను నమ్ముకున్నారని ఆరోపించారు. తను ధర్మాన్ని, సత్యాన్ని నమ్ముకుంటే చంద్రబాబు అబద్దాన్ని అసత్యాన్ని నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. నాలుగేళ్లుగా మంచి చేస్తున్న ప్రభుత్వం ఒకవైపు ఉంటే... నలభై సంవత్సరాల ఇండస్ట్రీ అంటూ దోచుకున్న వారంతా మరోవైపు ఉన్నారు. ఓవైపు పేదవాడి ప్రభుత్వం ఒకవైపు ఉంటే... మరోవైపున పెత్తందార్లకు మద్దతు తెలిపేవాళ్లు ఉన్నారు. ఇప్పుడు ప్రజలు ఎవరికి మద్దతు ఇవ్వాలో నిర్ణయించుకోవాలని విజప్తి చేశారు. జాబ్ హబ్ గా ఉత్తరాంధ్రఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాల పర్యటనలో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, అదానీ డేటా సెంటర్, అలాగే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు పునాది రాళ్లు వేశారు. అనంతరం విజయనగరం భోగాపురం మండలం సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఈ క్రమంలో రానున్న కాలంలో ఉత్తరాంధ్రుల కోసం తీసుకురానున్న అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల గురించి చెప్పారు.సభలో మాట్లాడుతూ 'అన్ని ప్రాంతాలు బాగుపడాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం. వెనుకబడిన ఉత్తరాంధ్రా అభివృద్ధికి కట్టుబడే ఉన్నాం. ఇటీవలే మూలపేటలో శంకుస్థాపన చేసిన ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు కేంద్ర బిందువుగా మారనుంది. తారకరామ తీర్థ సాగర ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నాం. ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర జాబ్ హబ్‌గా మారనుంది' అన్నారు.

# రైతన్నలకు భరోసా ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు రైతులను వారిమానాన వారిని గాలికి వదిలేశారు. వారికి సకాలంలో తగుస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వడం లేదు, ధాన్య సేకరణ చేసి సకాలంలో నగదు చెల్లించడం లేదని అన్నారు.

5 ఏళ్ల కిందట ప్రారంభోత్సవం జరిగిన భోగాపురం ఎయిర్ పోర్ట్ ను తన సొంత ప్రచారం కోసం తిరిగి దాన్నే ప్రారంభోత్సవం అంటూ ఫుల్ పేజీ యాడ్ లకు ప్రభుత్వ ధనం భారీగా ఖర్చు చేస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం లేకున్నా కేవలం కమిషన్ల కోసం హిందూజాలకు, అమూల్ కు వేలకోట్లు ప్రభుత్వ ధనం ఇస్తున్నారు. ఈ దుబారా చేయకుండా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదు? కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో ధాన్యంతో పాటు మిరప, మొక్కజొన్న, పసుపు, శనగ, వేరుశనగ, మామిడి, అరటి, ఇతర ఉద్యాన పంటలు దెబ్బతిని రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారు. అకాల వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిచి నష్టపోతే.. అది వ్యాపారుల పంట అని అసత్యాలు రాస్తున్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. కళ్లాల్లో ఆరబోసిన పంట దెబ్బతింది. రైతులకు గోనె సంచులు కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో జగన్ రెడ్డి ఉన్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పసుపు, మొక్కజొన్న రోజూ తడుస్తూనే ఉన్నాయి. ఓ వైపు అకాల వర్షాలు, మరోవైపు పండించిన పంటలకు మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ లో కురిసిన అకాల వర్షాలకు కూడా 2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు గురై ఏడుగురు వరకు దుర్మరణం పాలయ్యారు. అసలు ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయో కూడా అంచనాలు రూపొందించకపోవడం జగన్ రెడ్డి నిర్లక్ష్య, రైతు రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం. దీంతో రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు.

వ్యవసాయం గిట్టుబాటు కాక కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉంది. నాలుగేళ్లలో దాదాపు 3వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డా దిద్దుబాటు చర్యలు చేపట్టడం లేదు. అకాల వర్షాలతో ఒక్కో రైతు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టపోయారు. పంట నష్టం అంచనాలు రూపొందించి తక్షణమే పరిహారం అందించాలి. నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతుకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందజేయాలి. మిర్చి, అరటి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని అన్నారు.

పిడుగుపాటు గురై మరణించిన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించాలి. అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి. రై తు ల కు తగినన్ని నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలి. తరుగు పేరుతో రైతుల్ని దోచుకోవడం అరికట్టాలి. ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదని అయన ప్రశ్నించారు.

# వరి కోతలు ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు, అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన వరి ధాన్యం సేకరణ, భవిష్యత్తులో యాసంగి వరి ముందస్తుగా కోతలకు వచ్చేలా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో యాసంగి వరి కోతలు మార్చి నెలలోపే పూర్తయ్యేలా ఎలాంటి విధానాలు అవలంభిచాలో అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఈ దిశగా రాష్ట్ర రైతాంగాన్ని కూడా చైతన్యం చేయాలని చెప్పారు.వ్యవసాయ అభివృద్ధికి, రైతు కుటుంబాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ ఊహించని రీతిలో సత్ఫలితాలను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్నో రాష్ట్రాలను అధిగమనిస్తూ... తెలంగాణ రైతులు వరి ధాన్యాన్ని పండిస్తున్నారని చెప్పారు. రైతులు ఎంత పంట పండించినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కష్టాలు కోర్చి అయినా గింజ లేకుండా కల్లాల వద్దకే వెళ్లి సేకరిస్తుందని పేర్కొన్నారు. రైతుల కోసం ఇంత చిత్త శుద్ధితో పని చేస్తున్న ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేదని అన్నారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఆపలేమని చెప్పారు. అయినా మనకేం సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించలేదని వివరించారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తూ ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. అలాగే ఆర్థికంగా రాష్ట్ర ఖజానాలు ఎంత భారమైనా వెనుకంజ వేయకుండా రైతన్నలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు యాసంగి వరి ధాన్యం తడుస్తున్న నేపథ్యంలో రైతన్నల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుందని అన్నారు. అయితే పంట కోతలను ఓ నాలుగైదు రోజులు ఆపితే బాగుంటుందని సీఎం కేసీఆర్ అన్నదాతలకు సూచించారు. కొన్ని చోట్ల అకాల వర్షాలు కొనసాగుతుండడం వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అయినా త్వరలోనే సేకరణ పూర్తి చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ అని కుమార్ చెప్పారు. మరో మూడు నాలుగు రోజుల పాటు వానలు కొనసాగనున్నాయని అధికారులు వివరించారు. దీంతో అప్పటి దాకా వరి పంటను కోయకుండా ఆపటం మంచిదని, దీని వల్ల ధాన్యం తడవకుండా జాగ్రత్త పడొచ్చని సూచించారు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలను గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తులో నష్టాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. మార్చి నెల తర్వాత వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఆలోపే కోతలు పూర్తి చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు.

# 9న హైదరాబాద్ లో జీరో షాడో డే

(మొదటిపేజీ తరువాయి)

గమనించవచ్చని సూచించారు. ఈనెల 9వ తేదీనే కాకుండా ఆగస్టు 3వ తేదీన కూడా జీరో షాడో డే ఏర్పడుతుందని వివరించారు. సమయంలో మార్పులతో దాదాపుగా అన్ని ప్రాంతాల్లోనూ ఇలా నీడ మాయం అవుతుందని హరిబాబు శర్మ చెప్పుకొచ్చారు. అయితే ఏప్రిల్ 25 (మంగళవారం) న సరిగ్గా మధ్యాహ్నం 12.17 నిముషాలకు ఈ నీడలు కనిపించకుండా పోతాయని శాస్త్రవేత్తలు తేల్చి చెప్పారు. బెంగళూరులోని కోరమంగళలో ఉన్న) అధికారులు క్యాంపస్‌లో పలు ఈవెంట్‌లు చేయనున్నారు. ఇప్పటికే దీనిపై బెంగళూరు సిటిజన్లు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వివరాల ప్రకారం...జీరో షాడో టైమ్‌లో ఏ వస్తువుపైన కానీ, మనిషిపైన కానీ సూర్యుడి కాంతి పడినా నీడ కనిపించదు. దీన్నే టెక్నికల్ పరిభాషలో జెనిత్ పొజిషన్ అంటారు. ఈ కారణంగానే జీరో షాడో డే వస్తుంది. ఏటా రెండుసార్లు ఈ ఫినామినన్ జరుగుతుందని వెల్లడించింది. కర్కాటక, మకరరేఖల మధ్యనున్న ప్రాంతాల్లోనే ఇది కనిపిస్తుంది. జీరో షాడో టైమ్‌లో సూర్యుడి అక్షాంశం, మనిషి అక్షాంశం సమాంతరంగా ఉంటాయి. అంటే సూర్యుడి కాంతి మనిషి పరిధిని దాటి పోలేదు. అందుకే కింద నీడ పడదు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగే క్రమంలో రొటేషన్ యాక్సిస్ 23.5 డిగ్రీల మేర వంగిపోతుంది. ఈ క్రమంలోనే మన వాతావరణంలో మార్పు వస్తూ ఉంటుంది. అంటే...కాంతి తీవ్రతలో మార్పు వస్తుంది. సూర్యుడు నట్ట నడి మధ్యకు వచ్చేశాడు..అందుకే ఇంతగా ఎండ మండుతోంది అనుకుంటాం. కానీ...సూర్యుడు కచ్చితంగా నడి నెత్తి మీదకు కేవలం రెండేసార్లు వస్తాడు. ఉత్తరాయణంలో ఓసారి, దక్షిణాయనంలో మరోసారి ఇవి జరుగుతాయి. అప్పుడు మాత్రమే కరెక్ట్‌గా మధ్యలోకి వచ్చేస్తాడు సూర్యుడు. దీన్నే జెనిత్ పాయింట్ అని పిలుస్తారు. ఇక టెక్నికల్‌గా చెప్పాలంటే సూర్యుడు మకరరాశి, కర్కాటక రాశి మధ్య +23.5,-23.5 డిగ్రీల అక్షాంశాల మధ్య ఉన్నప్పుడు ఈ వింత జరుగుతుంది. కరెక్ట్‌గా మధ్యలోకి వచ్చేయడం వల్ల సూర్య కిరణాలు స్ట్రెయిట్‌గా భూమిని తాకుతాయి. అందుకే మన నీడ కనిపించదు. భువనేశ్వర్, ముంబయి, హైదరాబాద్, బెంగళూరులో ఈ జీరో షాడో డే తరచూ కనిపిస్తూ ఉంటుంది. ఇదంతా రెప్ప పాటులోనే జరిగినప్పటికీ..దాని ప్రభావం మాత్రం దాదాపు నిముషం పాటు ఉంటుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2021లో ఒడిశా, భువనేశ్వర్‌లో ఇలానే జరిగింది

# చంద్రబాబు ఎప్పుడైనా అరెస్ట్ కావొచ్చు

**విజయవాడ:**



స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో టీడీపీ అధినేత , ప్రతిపక్ష నేత చంద్రబాబు ఎప్పుడైనా అరెస్ట్ కావొచ్చని ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ పై హైకోర్టు ఇచ్చిన స్టేను సుప్రీంకోర్టు కొట్టి వేసిన అంశంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ పై న్యాయస్థానం ఏ దృష్టిలో చూడాలో అదే దృష్టి లో చూసిందన్నారు. రాజకీయ పార్టీ ల నిర్ణయాలు.. .ప్రభుత్వ నిర్ణయాలు...పై సమీక్ష చెయ్యచ్చా లేదా అనేది ఎప్పుడు చర్చనీయాంశమే నన్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రజలకి నష్టం కలిగించినప్పుడు ఖచ్చితంగా సమీక్ష జరగాలని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. అయితే సమీక్ష కక్ష పూరితంగా చేస్తే మాత్రం తప్పు అవుతుందన్నారు. మా ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసి అసెంబ్లీ లో చర్చించాక సిట్ ఏర్పాటు జరిగిందన్నారు. లోతుగా చూడాలనే ఉద్దేశంతో సిట్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. టీడీపీ సిట్ పై ఛాలెంజ్ చెయ్యడం దుస్సాహసమని.. భారీ స్థాయిలో జరిగే విచారణలో టీడీపీ కి భయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఆ రోజు స్టే తెచ్చుకున్న కూడా ఈ రోజు సుప్రీంకోర్టు ఎత్తి వేసిందన్నారు. రాష్ట్ర సంపద కు నష్టం కలిగించే కుట్రలను జగన్ ప్రభత్వం భగ్నం చేసిందన్నారు. ఇప్పుడు విచారణ ఇంకా సులభతరం అవుతుందని సజ్జల చెప్పుకొచ్చారు. అమరావతి భూ స్కామ్ లో నిజాలను బయట పెట్టడానికి ఇప్పుడు ఇంకా మార్గం సులువు అవుతుందన్నారు. ఫైబర్ నెట్...స్కిల్ దవలప్మెంట్ అన్నింటి లో విచారణ జరుగుతోందని అన్ని బయటకు వస్తాయని సజ్జల స్పష్టం చేశారు. అమరావతి లో వేల ఎకరాల భూమి... తరతరాల సంపద కోసం రియల్ ఎస్టేట్ స్కామ్ గా మార్చారని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాం లో చంద్రబాబు ఎప్పుడైనా అరెస్ట్ అవ్వచ్చునని జోస్యం చెప్పారు. అమరావతి లో ఎక్కడ టచ్ చేసిన అవినీతీ....ఇది ఒక కేస్ స్టడీ అన్నారు. అరెస్ట్ చేస్తే వేధింపులు.. చెయ్యకపోతే ధైర్యం లేదు అంటారని మండిపడ్డారు. ఇది కక్ష సాధింపు కాదు....దర్యాప్తు లో అన్ని తెలుస్తాయన్నారు. ఏపీ ప్రభుత్వ 'సిట్'పై స్టే విధిస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసును మరోసారి మెరిట్ ప్రాతిపదికన విచారించి తుది నిర్ణయాన్ని వెలువరించాలని హైకోర్టుకు సుప్రీం సూచించింది. హైకోర్టు ఈ కేసు అపరిపక్వ స్థాయిలో జోక్యం చేసుకొని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని సుప్రీంకోర్టు పేర్కొంది. అందువల్లనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను త్రోసిపుచ్చుతున్నామని వెల్లడించింది. సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో సంబంధం లేకుండా మెరిట్స్ ప్రాతిప్రదికన ఈ కేసును విచారించి తుది నిర్ణయం వెలువరించాలని హైకోర్టుకు సూచించింది.

# టోల్ గేట్ వసూళ్లలో రికార్డు

(మొదటిపేజీ తరువాయి)

వాహనానికి ఫాస్టాగ్‌ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసిందని ఔఊంఎ ఆ ప్రకటనలో తెలిపింది. ఆ తర్వాత, ఫాస్టాగ్ ప్రోగ్రామ్ కింద టోల్ ప్లాజాల సంఖ్య 770 నుంచి 1,228 కి పెరిగింది. ఇందులో 339 రాష్ట్ర టోల్ ప్లాజాలు ఉన్నాయి. ఈ టోల్ గేట్ల వద్ద 'ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. 'ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్' సాంకేతిక కారణంగా, వాహనదార్లు టోల్ చెల్లింపు కోసం టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం లేదు. వాహనం టోల్ గేట్ దాటుతుండగానే, అంతకుముందే ఫాస్టాగ్‌కు అనుసంధానించిన బ్యాంక్ అకౌంట్ నుంచి ఆటోమేటిక్‌గా కొన్ని సెకన్లలోనే టోల్ చెల్లింపు జరుగుతుంది. వాహదారు ఖాతా నుంచి డబ్బులు కట్ అయి, టోల్ ప్లాజా యాజమాన్యం ఖాతాలోకి వెళ్లిపోతాయి. గతంలోలాగా బండిని ఆపి టోల్ చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో, ప్లాజాలు ఉ జాతీయ రహదార్లు మీద ట్రాఫిక్ జామ్ సమస్య కూడా తగ్గింది. ఫాస్టాగ్ విధానం వచ్చిన తర్వాత స్లిప్ ద్వారా టోల్ వసూలుకు కాలం చెల్లింది. వీటన్నింటి వల్ల వాహనదార్ల చికాకులు చాలా తగ్గాయి. దేశవ్యాప్తంగా, ఇప్పటి వరకు దాదాపు 97 శాతం వాహనాలకు ఫాస్టాగ్ స్టిక్కర్ విస్తరించింది. వినియోగదార్లకు 6.9 కోట్లకు పైగా ఫాస్టాగ్‌లు జారీ అయినట్లు (ఔఊంఎ) వెల్లడించింది. హైవే వినియోగదార్లు ఫాస్టాగ్‌ని స్థిరంగా, చురుగ్గా స్వీకరించడం వల్ల టోల్ కార్యకలాపాల సామర్థ్యం మెరుగుపడింది. అంతేకాదు, జాతీయ రహదారి ఆస్తులపై మరింత ఖచ్చితమైన మూల్యాంకనం సాధ్యమైంది. తద్వారా, భారతదేశంలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణం, పాత వాటి విస్తరణ, ఇతర హైవే కార్యక్రమాల వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం మరింత ఎక్కువ పెట్టుబడులు సాధ్యమయ్యాయి. ఫాస్టాగ్ కార్యక్రమాన్ని టోల్ ప్లాజాలకే పరిమితం చేయకుండా, పార్కింగ్ స్థలాలకు కూడా విస్తరించారు.

# రెచ్చిపోతున్న దొంగలు

**తిరుపతి :**

రుపతి జిల్లాలో దొంగలు రెచ్చి పోతున్నారు. వేసవి కాలం వస్తేనే దొంగల బెడదతో ప్రజలు భయంతో వణికి పోతున్నారు. ఉక్కపోత భరించలేక ఇంటి ముందు, డాబా మీద కుటుంబం మొత్తం నిద్రపోతుంటే ఇంట్లో చొరబడి చోరీలు చేస్తుంటాయి కొన్ని ముఠాలు. ఒంటరిగా వ్యక్తులు ఉన్న ఇళ్ళతో పాటుగా, తాళాలు వేసిన ఇళ్ళను టార్గెట్ గా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా తాళాలు వేసిన మూడు ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు, ఉన్నదంతా దోచుకుని, అక్కడే దర్జాగా స్నానం చేసి మరి సొమ్ముతో ఉడాయించిన ఘటన తిరుపతి జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుపతి జిల్లా చంద్రగిరి కొత్తపేటలోని శ్రీశ్రీ నగర్ లో కాపురం ఉంటున్న ఈశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం అనంతపురంకు వెళ్లింది.. ఐతే పక్కా సమాచారంతో సోమవారం అర్ధరాత్రి ఆమె ఇంటి తాళాలు పగులగొట్టి చోరబడిన దొంగలు, కబోర్డులో దాచి ఉంచిన నగలు దోచుకున్నారు. అలాగే విజయనగర్ కాలనీకి చెందిన సుమతి తాళాలు వేసుకుని మేడపై నిద్రిస్తుండగా, ఇంటి తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా సుమతి ఎదురుగా నివాసం ఉంటున్న మేఘన ఇంటికి తాళం వేసి తిరుపతికి వెళ్లింది. మేఘన ఇంట్లో కూడా చొరబడిన దొంగలు సొమ్ముతో పాటుగా, బంగారు నగలను దోచుకెళ్లారు. మంగళవారం ఉదయం ఇంటి తాళాలు బద్ధలుకొట్టి ఉండడాన్ని గమనించి, ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. ఐతే యజమాని ఫిర్యాదుతో సంఘటన స్థలంకు చేరుకున్న చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.. ఎంత నగదు, బంగారం చోరీ జరిగిందన్న అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో సంఘటన స్థలంలో క్లూస్ ని సేకరించారు.. మూడు ఇళ్ళల్లో దొంగతనాలు చేసిన దుండగులు శ్రీశ్రీనగర్ లో నివాసం ఉంటున్న ఈశ్వరి ఇంటి సమీపంలో స్నానం చేసి టవల్, సోప్ అక్కడి వదిలి వెళ్లారు..

## బంగారం తక్కువైందని పెళ్లి క్యాన్సిల్ చేసిన వధువు

**లక్నో :**

సమయానికి కట్నం డబ్బులు ఇవ్వలేదనో, మర్యాదలు తక్కువ అయ్యాయనో, రకరకాల కారణాలతో కొందరు పెళ్లి కొడుకులు.. పెళ్లి పీటలపైనే పెళ్లిని క్యాన్సిల్ చేసిన సందర్భాలు ఉన్నాయి. మరి ఇదే కట్న కానుకల విషయంలో వధువు తన పెళ్లిని క్యాన్సిల్ సందర్భాలు ఎప్పుడైనా చూశారా? లేదంటే ఇప్పుడు చూసేయండి. అవును.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ దేహత్‌లో విచిత్ర ఘటన వెలుగు చూసింది. వరుడు తనకు బంగారం, బహుమతులు తక్కువగా ఇచ్చాడని ఆరోపిస్తూ.. పీటల మీద పెళ్లిని క్యాన్సిల్ చేసేసింది పెళ్లి కూతురు. దాంతో లబోదిబోమంటూ ఆ వరుడు పోలీసులను ఆశ్రయించాడు. ఎలాగైనా తమ పెళ్లి జరిగేలా చూడాలని పోలీసుల ఎదుట ప్రాధేయపడ్డాడు. మరి పోలీసులు ఏం చేశారు? ఆ తరువాత ఏం జరిగింది?ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు చూద్దాం. బన్వారీ గ్రామానికి చెందిన శ్యామ్ నారాయణ్ కుమార్తె వివాహం మన్పూర్ గ్రామానికి చెందిన లాలా రామ్ కుమారుడితో నిశ్చయమైంది. ఈ వివాహం ఎలాంటి కట్నం లేకుండా జరగాల్సి ఉంది. పెళ్లి రోజున వరుడి కుటుంబ సభ్యులు ఊరేగింపుగా రాగానే అమ్మాయిలు ఆడపడుచులకు ఘనంగా స్వాగతం పలికి వరుడు కృష్ణ మురారిని తీసుకెళ్లారు. అనంతరం ద్వారపూజ, జైమల్లు జరిగాయి. అంతా బాగానే ఉంది, కానీ మరో క్రతువులో పెళ్లి కూతురు కూడా పాల్గొనాల్సి ఉంది. అప్పుడే ఆమె బిగ్ ట్విస్ట్ ఇచ్చింది. ఆ క్రతువులో పాల్గొనడానికి నిరాకరించింది. ఎందుకంటే..ఆ క్రతువులో పాల్గొనాలాటే తనకు బంగారం, బహుమతులు ఇవ్వాలని డిమాండ్ చేసింది వధువు. అవి ఇవ్వకపోతే ఎలా ఊరేగింపుగా వచ్చారో అలాగే తిరిగి వెళ్లండి అంటూ అల్టీమేటం ఇచ్చింది. తక్కువ నగలతో తాను పెళ్లి చేసుకోనని, పెళ్లి కావాలంటే నగలు ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేసింది. లేదంటే పెళ్లి ఊరిగేంపుతో తిరిగి వెళ్లిపోండి అని స్పష్టం చేసింది. దాంతో పెళ్లి కాస్తా అకస్మాత్తుగా ఆగిపోయింది. పెద్దలు ఆ అమ్మాయితో మాట్లాడిన ఫలితం లేకుండా పోయింది. పెళ్లి కూతురు చర్యతో నిర్ఘాంతపోయిన వరుడు ఏం చేయాలో అర్థంకాక.. పోలీసులను ఆశ్రయించాడు. తన పెళ్లి జరిగేలా చూడాలని వేడుకున్నాడు. పోలీసులు కూడా చాలా ప్రయత్నించారు. కానీ, ఆ అమ్మాయి పెళ్లికి అంగీకరించలేదు. దాంతో చేసేదేమీ లేక పెళ్లి కొడుకు, అతని పరివారమంతా తిరిగి వెళ్లిపోయారు. ఇదిలాఉంటే.. ఈ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. దీనిపై కొందరు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. వరకట్నం డిమాండ్ చేసిన అబ్బాయిలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని, మరి అదే వరకట్నం డిమాండ్ చేస్తున్న అమ్మాయిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

# ఢిల్లీ తర్వాత బెంగళూర్

**హైదరాబాద్ :**

ఢిల్లీలో నిర్మించిన బీఆర్ఎస్ నూతన కార్యాలయాన్ని మే 4న అట్టహాసంగా ప్రారంభించనున్నారు. బీఆర్ఎస్‌గా మారిన అనంతరం పార్టీ కార్యకలాపాలకు జాతీయ స్థాయిలో కార్యాలయం ఉండాలనే ఉద్దేశంతో ఢిల్లీలో శాశ్వత కార్యాలయాన్ని నిర్మించారు. జాతీయస్థాయి పార్టీ కార్యకలాపాలన్నీ కేంద్ర కార్యాలయం నుంచి నడువనున్నాయి. వివిధ పార్టీలను ఒకే వేదిక మీదికి తీసుకురావడం, సదస్సులు, సమావేశాలకు పార్టీ కార్యాలయం ఒక వేదికగా పనిచేస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వసంత్ విహార్ లో నిర్మించిన సెంట్రల్ పార్టీ కార్యాలయ పనులను సీఎం కేసీఆర్ పరిశీలించాల్సి ఉంది. మే 4న పార్టీ కార్యలయాన్ని ప్రారంభించనున్నట్లుగా కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. జాతీయ స్థాయి బీఆర్ఎస్ కార్యకలాపాలన్నీ ఇక్కడి నుంచే జరగనున్నాయి. పార్టీ ప్రారంభోత్సవం తర్వాత తిరిగి హైదరాబాద్ కు రానున్నారు. అప్పటి వరకు కేసీఆర్ ఢిల్లీలోనే ఉండనున్నారు. బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ రాజశ్యామల యాగం చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమలో మంత్రులు, ఎమ్మెల్యేలు సహా 200 మంది ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని వసంత్ విహార్ లో 2021 సెప్టెంబర్ లో భవనానికి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఇపుడు పూర్తి చేసి ప్రారంభిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ కోసం తొలుత ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో తాత్కాలిక కార్యాలయాన్ని డిసెంబర్ 14న కేసీఆర్ ప్రారంభించారు. ఇది కేవలం ఒక గుర్తింపు కోసం మాత్రమే ఏర్పాటు చేసినట్లు అప్పుడే పార్టీ వర్గాలు వివరించాయి. తాజాగా శాశ్వత భవనం పూర్తి కావడంతో మే 4న అట్టహాసంగా పార్టీ కార్యాలయం ప్రారంభించాలని నిర్ణయించారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ భవనాన్ని ప్రారంభిస్తారు. బీఆర్ఎస్ జాతీయ స్థాయి కార్యకలాపాలన్నీ కేంద్ర కార్యాలయం నుంచే నడువనున్నాయి. వివిధ పార్టీలను ఒకే వేదిక మీదకు తీసుకొని రావడం, సదస్సులు, సమావేశాలు నిర్వహించడానికి పార్టీ కార్యాలయాన్ని ఉపయోగించనున్నారు. ఇకపై ఢిల్లీలోని కేంద్ర కార్యాలయం అనేక జాతీయ స్థాయి చర్చలకు వేదికగా పని చేయనున్నది. ఢిల్లీ పర్యటన అనంతరం కేసీఆర్ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జేడీఎస్ తరపున ప్రచారంలో పాల్గొంటారని చెబుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జేడీఎస్ తరపున ప్రచారం చేసేందుకు రావు బహుశా అక్కడికి వెళ్లే అవకాశం ఉందని పార్టీ అంతర్గత సమాచారం. కేసీఆర్‌ను జేడీఎస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ కర్ణాటకలో తమ పార్టీకి ప్రచారం చేయాల్సిందిగా కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే దీనిపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారని చెబుతున్నారు. అయితే కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. కేసీఆర్ ఢిల్లీ పర్యటన తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపాయి.

# ప్రధానితో ఏపీ నేతల భేటీ

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ కు రండి అంటూ ప్రధాని నరేంద్ర మోదీని భారతీయ జనతా పార్టీ నేతలు ఆహ్వానించారు. కర్ణాటక ఎన్నికల తరువాత రాష్ట్ర పర్యటనకు రావాలని కోరినట్లుగా పార్టీ నేతలు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు రండీ... ప్రధానిని ఆహ్వానించిన బీజేపీ నేతలు...కర్ణాటక ఎన్నికలపై బీజేపి ప్రత్యేక దృష్టి సారిచింది. దీంతో ఇప్పుడు ఆ పార్టీ నేతలంతా కర్ణాటక ఎన్నికల పైనే ప్రత్యేకంగా పని చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో తెలుగు ఓటర్లు సైతం అధికంగా ఉండటంతో భారతీయ జనతా పార్టీకి చెందిన ఆంధ్రప్రదేశ్ నేతలు కర్ణాటక రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ కు చెందిన నాయకులు కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీని కలిశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. కర్ణాటక ఎన్నికలు ముగిశాక ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించిట్లు విష్ణువర్ధన్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాలని, అభివృద్ధి పనులను ప్రారంభించాలని ప్రధాని మోదీని బెంగళూరులో నేరుగా కలసి కోరామని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కర్ణాటక ఎన్నికల్లో కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు.. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల పర్యటన వ్యవహారాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో ఉన్న మోదీకి కలిసినట్లు చెప్పారు. మోదీ మన్ కీ బాత్ వందో ఎపిసోడ్ పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షాలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు కూడా కేంద్ర నిధులతో రాష్ట్రంలో చాలా వరకు అమలవుతున్నందున, ఏపీలో పర్యటించాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అన్ని విషయాలపై స్పష్టమైన అవగాహన ఉందని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోదీ సభలకు విశేషమైన స్పందన వచ్చిందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎక్కడ చూసినా మోదీ నామస్మరణే వినిపిస్తోందని బీజేపీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా కర్నాటకలో బీజేపి ప్రభుత్వం తిరిగి వస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. క్షణం తీరిక లేకుండా, మోదీ ప్రత్యేక శ్రద్ధతో.. ఎన్నికల ప్రచారంతోనేటితరం యువ నేతలకు ఎంతో స్ఫూర్తి పొందుతున్నారని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో పనిచేస్తున్న నేతలందరికీ మోదీ పర్యటన, పార్టీ వ్యవహారాలు ఓ పాఠం లాంటివని, ప్రజలకు ఎలా భరోసా ఇవ్వాలి. చేసిన అభివృద్ధి వివరించి ప్రజల నమ్మకాన్ని ఎలా చూరగొనాలి.. అనే విషయాలను మోడీ నుంచి నేర్చుకున్నామని పార్టీ నేతలు అంటున్నారు. కర్ణాటకలో మళ్లీ కమల వికాసం ఉంటుందన్న నమ్మకాన్ని మోదీ సభలకు వస్తున్న స్పందనతో అర్థం అవుతుందని చెబుతున్నారు. కర్ణాటక ఎన్నికల తరువాత జరిగే తెలంగాణ రాష్ట్ర ఎన్నికలపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. పనిలో పనిగా ఇప్పటికే ఎన్నికల ఫీవర్ పెరిగిపోవటంతో, ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు పై బీజేపీ ఫోకస్ చేయాలని భావిస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ లో ప్రధాని మోదీ పర్యటించినప్పటికీ అది కేవలం అధికారిక పర్యటన మాత్రమే కావటంతో, పార్టీ శ్రేణులకు అంతగా టచ్ లోకి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎన్నికల సీజన్ మెదలవటంతో,తెలంగాణాతో పాటుగా ఆంధ్రప్రదేశ్ లో మోదీ పర్యటనలు ప్లాన్ చేస్తే పార్టీకి కొంత ప్లస్ అయ్యే అవకాశం ఉందని కమల దళం భావిస్తోంది.

# పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ

**కాకినాడ :**

జమిందారులు పాలించిన పిఠాపురం సంస్థానంకు ఎంతో చారిత్ర ఉంది. కాకినాడకు 26 కిలో మీటర్ల దూరంలో ఉండే పిఠాపురం నియోజక వర్గం కాకినాడ జిల్లాలోనే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రతీ ఎన్నికల్లోనూ విభిన్న తీర్పునిచ్చే ఇక్కడి ఓటర్లు ఈ సారి ఏపార్టీకు జై కొడతారో అని ఆసక్తి నెలకొంది. పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాలు కలబోసిన ఈ నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గ ఓట్లు అత్యధికం. పిఠాపురం నియోజకవర్గంపై జనసేన అధినేత దృష్టి కూడా సారించడంతో ఒక్కసారిగా ఈ నియోజకవర్గంపై అన్ని పార్టీలు చూపు పడింది.. ఈ నియోజకవర్గ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది.. ఒక వేళ జనసేనాని గనుక ఇక్కడి నుంచి పోటీకు దిగితే వైసీపీ, టీడీపీ కూడా బలమైన అభ్యర్థినే బరిలోకి దింపే అవకాశాలు లేకపోలేదు.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కాపులు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో పిఠాపురం, రాజోలు, అమలాపురం, కొత్తపేట నియోజకవర్గాలున్నాయి. అయితే ఇందులో జనసేనకు పట్టున్న నియోజకవర్గాలుగా పిఠాపురం, అమలాపురం, రాజోలు కనిపిస్తున్నాయి. ఇందులో పిఠాపురం మినహా అమలాపురం, రాజోలు రెండూ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలే. 2019 ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీచేసిన రెండు నియోజకవర్గాలు అంత అనుకూలం కాకపోవడంతో ప్రతికూల ఫలితాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సారి ఆ తప్పు జరక్కుండా ఉండేం దుకు పిఠాపురంలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నట్లుగా చెబుతున్నారు. పిఠాపురం నియోజక వర్గంలో ప్రతీ ఎన్నికల్లోనూ ఇక్కడి ఓటర్లు విభిన్నమైన తీర్పు నే ఇచ్చారు. 2004లో రాష్ట్ర మంతా కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మ్రోగిస్తే ఇక్కడ బీజేపీ తరపున పోటీచేసిన ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఎన్నికయ్యారు. ఆ తరువాత 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ప్రస్తుత కాకినాడ ఎంపీ వంగా గీత గెలుపొందారు. రాష్ట్ర విభజన తరువాత 2014 సార్వత్రిక ఎన్నికల్లో 2009లో టీడీపీ తర పున పోటీ చేసి ఓడిపోయిన ఎస్వీఎస్ఎన్ వర్మను కాదని పోతుల విశ్వం కు టీడీపీ టిక్కెట్టు ఇచ్చింది.. వైసీపీ తరపున ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబబాబు పోటీచేశారు. టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీలో దిగిన ఎస్వీఎస్ఎన్ వర్మ 47,080 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2019లో ఒకప్పుడు బీజేపీ తరపున పోటీచేసి ఎమ్మెల్యే అయిన పెండెం దొరబాబు వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీడీపీ, జనసేన పొత్తులు పెట్టుకోకుంటే ఇక్కడ 2009 సీన్ రిపీట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన ప్రస్తుత టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ మంచి పట్టున్న నాయకునిగా గుర్తింపు ఉంది.



వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా ప్రజల్లో ఉంటూ పట్టునిలుపుకుంటున్నారు. ప్రస్తుత జనసేన ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి కూడా నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ గనుక పోటీచేస్తే వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు బాగానే పట్టు ఉన్నప్పటికీ ఆయన్ను వేరే నియో రాజకవర్గం పంపించి ఇక్కడ ఇదివరకు ప్రజారాజ్యం తరపున పోటీచేసి గెలుపొందిన కాకినాడ ఎంపీ వంగా గీతను రంగంలోకి దింపే అవకాశాలున్నాయని చర్చ జరుగు తోంది. గతంలో ఓసారి గెలుపును అందిపుచ్చుకున్న బీజేపీ కూడా అభ్యర్థిని నిలిపే అవకా శాలు లేకపోలేందంటున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాలు ఎక్కువగా ఉన్న పిఠాపురంలో బీజేపీకు కూడా మంచి ఓటు బ్యాంకు ఉండడమే దీనికి కారణమని అంటున్నారు. ఒక వేళ టీడీపీ, జనసేన పొత్తులతో ఎన్నికలకు వస్తే ఈ సీటు జనసేన కే కేటాయించే అవకాశాలు న్నాయని, టీడీపీ ఇంఛార్జి వర్మను మరో నియోజక వర్గానికి పంపే పరిస్థితులుంటాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ లో బలగం సెంటిమెంట్

**హైదరాబాద్ :**

తెలంగాణ కాంగ్రెస్‌లో నాయకుల మధ్య ఐక్యత ప్రధాన సమస్యగా మారింది. సభలు?సమావేశాల్లో కలిసి మాట్లాడుకుంటారు. ఫొటోలకు ఫోజులు ఇస్తారు. ఆ తర్వాత కడుపులో కత్తులు పెట్టుకొంటారనే విమర్శ ఉంది. ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ తరుణంలోనే కాంగ్రెస్‌లో నాయకుల మధ్య ఐక్యత ఎక్కడ?అనే చర్చ జరుగుతోందట. అందుకే నాయకులంతా ఏకతాటి మీద ఉన్నారనే ఇండికేషన్ ఇవ్వాలని చూస్తుంది అధిష్టానం. ఇప్పటికే పార్టీకి నష్టం చేసేలా కామెంట్స్ చేసిన నాయకులను బుజ్జగించిందని సమాచారం. కఠినంగా వ్యవహరిం చాల్సిన సందర్భంలోనూ కాస్త సానుభూతిని ప్రదర్శించిందని టాక్. ప్రత్యేక సమావేశాలు పెట్టిన నాయకులను అధిష్టానం దూతలు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అందరూ కలిసి ఉండాలనే మంత్రాన్ని విహెచ్ లాంటి సీనియర్ నేతలు ఎత్తుకుంటున్నారు. ఇక?ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన నిరుద్యోగ సభలో ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. నల్గొండ జిల్లాకు రేవంత్ రావాల్సిన అవసరం లేదని చెప్పిన నాయకులు?ఘనంగా స్వాగతం పలికారు. క్లాక్ టవర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి..ఉత్తమ్..రేవంత్ ఈ ముగ్గురు నాయకులు వేదికను పంచుకున్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రేవంత్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తటం హాట్ టాపికైంది. పక్కనే ఉన్న ఉత్తంకుమార్ రెడ్డిని ఆలింగనం చేసుకుంటూ మేమంతా ఒకటేననే సంకేతాన్ని ఇచ్చారు కోమటిరెడ్డి. ఇక మాజీ పీసీసీ చీఫ్ ఉత్తంకుమార్ రెడ్డి కూడా జానారెడ్డి సీనియర్ నాయకులందరితో సరదాగా గడిపారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని?మాజీ పీసీసీ చీఫ్ ఉత్తంకుమార్ రెడ్డిని అభినందనలతో ముంచెత్తారు. రేవంత్ రెడ్డిని నల్గొండకు రావద్దని ఎవరు అనలేదంటూ?కోమటిరెడ్డి అదే వేదికపై చెప్పుకొచ్చారు. ఇవన్నీ చూసిన పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరావు బలగం సినిమాలో లాగా అందరం కలిసిపోయామంటూ అదే వేదిక మీద నుంచి ప్రకటన చేశారు. ఇప్పటివరకు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రేవంత్ రెడ్డికి మధ్య చాలా గ్యాప్ ఉందనే పరిస్థితి నుంచి మెల్లమెల్లగా కలిసిపోయారని వరకు వ్యవహారం వచ్చింది. ఇక ఉత్తంకుమార్ రెడ్డి ?.జానారెడ్డి ఇద్దరూ రేవంత్‌కు సంబంధించిన అంశంలో ఉండే భిన్నాభిప్రాయాలను చర్చించుకొని సాఫీగా సాగిపోయే ప్రయత్నాలు చేస్తుంటారు జానారెడ్డి. నల్గొండలో నిర్వహించిన సభలో కాంగ్రెస్ బలగం సినిమాలో మాదిరిగా ఐక్యతా రాగాన్ని పలికింది. దీంతో ప్రస్తుతానికైతే అందరూ కలిసి ఉన్నారనే ఇండికేషన్ని పంపించగలిగారు. ఇది పార్టీకి కొంత బలం చేకూర్చే అంశంగానే చెబుతున్నారు. ఐతే?కాంగ్రెస్ నాయకులు ఎప్పుడు..ఎలా స్పందిస్తారో తెలియదు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి నాయకులు ప్రస్తుతం కొంత సంయమనం పాటిస్తున్నట్టే కనిపిస్తోంది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ నాయకులంతా కలిసి ఉన్నట్టే కనబడుతున్నారు. కానీ ఎప్పుడు ఏమవుతుందోనన్న టెన్షన్ మాత్రం కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తోంది. పార్టీలో నాయకులకు స్వేచ్ఛ ఎక్కువ. అంతర్గత అంశాలపైనా బహిరంగంగానే మాట్లాడుతుంటారు. ఇదే ప్రస్తుతం పార్టీకి తలనొప్పిగా మారింది. అంతర్గత అంశాలను ఎప్పుడూ బయటకు మాట్లాడని ఉత్తంకుమార్ రెడ్డి కూడా అసమ్మతి నేతల సమావేశంలో బయటపడ్డారు. ఇవన్నీ గతం. ఐతే నల్గొండలో కాంగ్రెస్ నేతలు ప్రదర్శించిన ఐక్యత చూసిన వాళ్లకు..బలగం సినిమాను గుర్తుకుతెచ్చింది. ఐతే ఈ ఐక్యత కొనసాగుతుందా?లేదంటే మళ్లీ ఏదో ఒక సమస్య వచ్చి గందరగోళంగా మారుతుందా? అనేది డౌటే. సీనియర్ నాయకులు కోరుతున్న బలగం సినిమా సెంటిమెంట్ హిట్ అవుతుందో..ఫట్ అవుతుందో చూడాలి మరి !?

## కుప్పకూలిన బ్రిడ్జి.. తప్పిన ప్రాణాపాయం

**శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లాలో బ్రిటిష్ కాలంలో నిర్మించిన పురాతన బ్రిడ్జి కుప్పకూలిపోయింది. ఇచ్ఛాపురం సమీపంలోని బాహుదా నదిపై ఉన్న బ్రిడ్జి ఉదయం 6 గంటల సమయంలో ఒక్కసారిగా విరిగి పడింది. 1929 లో దీనిని నిర్మించారు. ఇచ్ఛాపురం పట్టణం నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జి కూలిపోవటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఉదయం 70 టన్నుల బరువున్న రాళ్ళ లారీ వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వంతెన కూలిపోయింది. ఆ సమయంలో బ్రిడ్జిపైన వెళ్తున్న వాహనాలు క్రింద పడిపోయాయి. బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని స్థానికులు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదు. అయితే వంతెన కుప్పకూలిన ఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కల్తీ పాల తయారీ.. ఎస్వోటీ దాడి

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో కల్తీ పాలు తయారి బయటపడింది. దాంతో ఎస్వోటీ పోలీసులు దాడులు జరిపారు. పాల వ్యాపారి కాసుల శేఖర్ (30) ను అదుపులోకి తీసుకున్నారు. 100 లీటర్ల కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. కల్తీ పాల తయారీలో వినియోగించే 500 మి. లీ హైడ్రోజన్ పెరాక్సైడ్, 2 కేజీ ల దోల్పూర్ స్కిమ్ పాల పౌడర్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పొచంపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు.

## దేవినేని హౌస్ అరెస్టు

**విజయవాడ**

తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. ఏపీ వ్యాప్తంగా నేడు రాస్తారోకోలకు కార్మికసంఘాల పిలుపు ఇచ్చిన నేపథ్యంలో అయనను హౌస్ అరెస్టు చేసారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. రాస్తారోకోలకు అనుమతి లేదంటూ పోలీసుల నోటీసులు ఇచ్చారు.

## లారీని ఢీకొన్న బస్సు

**జగ్గయ్యపేట**

విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై లారీని టీఎస్ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఘటనలో బస్సు లో వున్న పదిహేను మందికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ తన సిట్లో ఇరుక్కున్నాడు. క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురయిన రాజధాని బస్సు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతోంది.

## కానిస్టేబుల్ మల్లేష్ కు కలెక్టర్ ప్రశంస

**నాగర్ కర్నూలు**

నాగర్ కర్నూల్: చనిపోయిందనకున్న మహిళ ను సి.పి.ఆర్.చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ ను జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తన ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో ప్రశంసించారు. సమయ స్ఫూర్తిగా వ్యవహరించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ మల్లేష్ ను సన్మానించారు.ఈ సదర్భంగా జిల్లా కలెక్టరు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సి.పి.ఆర్.పైన ప్రతి ఒక్కరికీ అవగాహణ కలిగి ఉండాలనీ సమయ స్ఫూర్తిగా వ్యవహరించి ప్రతి ఒక్కరూ కానిస్టేబుల్ మల్లేష్ లా తయారవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు అరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్,డి.పి.ఓ రెనయ్య, డి.డి. ఎమ్.సందీప్ పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం

**కర్నూలు**

కర్నూలు జిల్లా కోడుమూరు నారా లోకేష్ యువగళం పాదయాత్ర బుధవారం కొనసాగింది రోడ్డు కి ఇరువైపులా లోకేష్ ని కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. తనని కలవడానికి వచ్చిన యువత, మహిళలు, వృద్దులను లోకేష్ కలిసి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పన్నులు విపరీతంగా పెంచేశారు. చెత్త పన్ను కట్టాలని వేధిస్తున్నారు. కట్టకపోతే ఇంట్లో ఎద్దైనా సంక్షేమ కార్యక్రమం వస్తే అందులో కట్ చేసుకుంటున్నారు అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు.

లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని అయన అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాకి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.

## రైతులను పరామర్శించిన బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల జిల్లా గంభీరావ్ పేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పరిశీలించారు. తరువాత అయన అక్కడి రైతులతో మాట్లాడారు. వడగండ్ల వానకు పూర్తిగా నష్టపోయమని, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. బతుకమ్మ చీరలు పేర్చి వడ్లను ఆరబెట్టుకుంటున్నారు. తరువాత బండి సంజయ్ నాగంపేటలో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అంతకుముందు ఎల్లారెడ్డిపేట లో తడిసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకున్న రైతులను అయన పరామర్శించారు.

# కడప టూ తిరుమల... ఎలక్ట్రిక్ బస్సులు

**కడప :**

ఏపీఎస్ఆర్టీసీ కొత్తగా 12 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. వీటిని కడప నుంచి తిరుమల మార్గంలో నడపబోతున్నట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రోజు కడప డిపోలో ఈ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం 12 బస్సులను గాను 6 బస్సులు నాన్ స్టాప్ గా నడవబోతున్నాయి. మరో ఆరు బస్సులు అవసరాన్ని బట్టి తిరుగుతాయి. తెల్లవారు జాము 4.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. కడప నుంచి తిరుమలకు వెళ్లే పెద్దలకు అయితే రూ.340, పిల్లకు అయితే రూ.260 చొప్పున ఛార్జీలు వసూలు చేయనున్నారు. ఈ సందర్భంగానే ఛైర్మన్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని డిపోల్లో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇప్పటికే తిరుమల - తిరుపతి మధ్య 50 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. రేణిగుంట ఎయిర్ పోర్టు - తిరుమల మధ్య 14, తిరుపతి - మదనపల్లె మధ్య 12, తిరుపతి - నెల్లూరు మధ్య 12 బస్సులు నడపనున్నట్లు మల్లికార్జున్ రెడ్డి వివరించారు. నోట్ల రద్దు, కరోనా పరిస్థితుల తర్వాత దేశంలో డిజిటల్ పేమెంట్స్ వాడకం పెరిగింది. క్యాష్ లెస్ పేమెంట్స్ వైపు వినియోగదారులు మొగ్గుచూపుతున్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఆన్ లైన్ పేమెంట్స్ అమల్లోకి రావడంతో ఆ దిశగా ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. బస్సు ప్రయాణాల్లో నగదు, చిల్లర సమస్యలను పరిష్కరించేందుకు డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. యూనిఫైడ్ టిక్కెటింగ్ సొల్యూషన్ పేరిట డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే వంటి యూపీఐ పేమెంట్స్ ద్వారా బస్సు టికెట్‌ను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించింది. డిజిటల్ చెల్లింపుల విధానాన్ని మొదటిగా విశాఖ జిల్లాలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. విశాఖ నగరం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే డీలక్స్, సూపర్ లగ్జరీ, గరుడ, అమరావతి సర్వీసుల్లో డిజిటల్ పేమెంట్స్ అమల్లోకి తీసుకొచ్చినట్లు ప్రకటించారు. త్వరలోనే విశాఖ జిల్లా వ్యాప్తంగా అన్ని బస్సుల్లో యూపీఐ పేమెంట్స్‌ను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తామని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల ఇచ్చేందుకు ప్రత్యేక రూపొందించిన టిమ్స్ పరికరాలు ఉపయోగిస్తున్నారు. త్వరలో వీటి స్థానంలో ఈ-పోస్ యంత్రాలను అందిస్తామని అధికారులు అంటున్నారు. విశాఖపట్నం జిల్లాకు 180 ఈ-పోస్ మిషన్లు అందించారు. వీటి వినియోగంపై ఇప్పటికే డ్రైవర్లు, కండక్టర్లకు తగిన శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతానికి బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ చేసేవారు 10 శాతంగా ఉండగా ఆ సంఖ్య క్రమంగా పెరుగుతోందని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.

# ఏపీలో కాంబో పొత్తులు..?

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో కలిసి వెళ్లేందుకు జనసేన ఆసక్తి చూపుతోంది. ఆ విషయాన్ని నాదెండ్ల మనోహర్ చాలా స్పష్టంగా చెబుతున్నారు. మరి బీజేపీ పయనం ఎటు ? అనేది చర్చనీయాంశంగా మారింది. 2014 కూటమి మళ్లీ కలిసి పోటీ చేయాలని కొంత మంది బీజేపీ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. అయితే వీరిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్న లీకులు కూడా ఇస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు మోదీకి మద్దతుగా మాట్లాడుతున్నారు. కానీ ఎన్డీఏలో చేరిక గురించి మాత్రం ఏమీ చెప్పడం లేదు. ఏపీ రాజకీయాల్లో కొద్ది రోజులుగా చర్చనీయాంశంగా ఉన్నది పొత్తులే. టీడీపీ, జనసేన కలిస్తే రాజకీయాలు ఏకపక్షంగా మారిపోతాయన్న ఓ అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది. ఈ సమయంలో ఆ రెండు పార్టీలు కలుస్తాయా లేదా అన్నది సస్పెన్స్ గానే మారింది. దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయాలని వైఎస్ఆర్‌సీపీ వైపు నుంచి సవాళ్లు వస్తున్నాయి. ఆ పార్టీ నేతలు ఈ రెండు పార్టీలు కలవకుండా ఎంత చేయాలో అంతా చేస్తున్నారు. ఇలాంటి సమయంలో పొత్తుల దిశగా ఆ రెండు పార్టీలు అజుగులు వేస్తున్నాయి. 2019 ఎన్నికల తర్వాత ఇప్పటికే వివిధ సందర్భాల్లో 3 సార్లు చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటి అయ్యా రు. టీడీపీ,జనసేన కలిసి ముందుకు వెళ్తా యని ఇప్పటికే ఉన్న రాజకీయ వాతావరణంలో కనిపిస్తోంది. లోకేష్ పాద యాత్రలో జనసేన నేతలు కూడా పాల్గొని సంఘీభావం తెలుపుతున్నారు. ఇప్పుడు వీరితో బీజేపీ కలుస్తుందా లేదా అన్నదే కీలకంగా మారింది. టీడీపీ, జనసేనతో బీజేపీ కలుస్తుందా లేదా అన్నది ఇప్పటికీ సస్పెన్స్ గానే ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉంచేందుకు కలిసి రావాలని బిజెపి కూడా పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. కానీ అసలు బీజేపీ ఏమనుకుంటుందో మాత్రం క్లారిటీలేదు. ఏపీ బీజేపీ నేతలు మాత్రం రెండు రకాలుగా విడిపోయారు. ఓ వర్గం అసలు టీడీపీతో వెళ్లే ప్రశ్నే లేదని.. కుటుంబ, అవినీతి పార్టీలకు వ్యతిరేకమంటోంది. జనసేనతో మాత్రమే కలిసి పోటీ చేస్తామని చెబుతోంది. అయితే మరో వర్గం మాత్రం టీడీపీతో పొత్తులుంటాయని బలంగా వాదిస్తోంది. మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. కానీ ఆయనపై హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేసిందని.. పొత్తుల గురించి ఎవరు మాట్లాడమన్నారని ప్రశ్నించారని బీజేపీ వర్గాలే లీక్ చేస్తున్నాయి. బీజేపీకి ఏపీలో పెద్దగా బలం లేదు. ఒక్క శాతం ఓట్లు మాత్రమే వస్తున్నాయి. కలిసి వచ్చే ఓట్ల పరంగా చూసుకోవాలంటే బీజేపీతో కూటమి కట్టడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదు. కానీ బీజేపీతో పొత్తు వల్ల ఎన్నికలు సక్రమంగా జరగడంతో పాటు ఏపీలో అరాచకాలను తగ్గించవచ్చని అనుకుంటున్నారు. అందుకే బీజేపీని కలుపుకోవాలనుకుంటున్నారు. ఇప్పటి వరకు అయితే చంద్రబాబుతో సంబంధం లేకుండా కలిసి పోటీ చేద్దామని జనసేనకు బిజెపి ప్రతిపాదిస్తోంది. దీనివల్ల వైసిపికే లాభం జరుగతుందని జనసేన భావిస్తోంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వస్తే.. ఆ పార్టీ కలిసి వస్తే జనసేనతో లేకపోతే ఒంటరిగా పోటీ చేసే చాన్స్ ఉంది. ఒక వేళ కర్ణాటకలో ఫలితాలు వ్యతిరేకంగా వస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. ఎన్డీఏలోకి టీడీపీని ఆహ్వానించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# దివాళా తీసిన గో ఫస్ట్

**ముంబై :**

వాడియా గ్రూప్‌కు చెందిన గో ఫస్ట్ ఎయిర్‌లైన్స్ అనూహ్య నిర్ణయం తీసుకుంది. స్వచ్ఛంద దివాలా ప్రక్రియకు దరఖాస్తు చేసుకుంది. ఇందుకోసం ఎన్‌సీఎల్‌టీని సంప్రదించింది. నిధుల లేమితో విమానాలను రద్దు చేసింది. స్టేక్ హోల్డర్లు, ఇన్వెస్టర్ల ప్రయోజనాలను కాపాడేందుకు దివాలా స్మృతిలోని సెక్షన్ 10 కింద నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌కు వెళ్లినట్టు గో ఫస్ట్ చీఫ్ కౌశిక్ ఖోనా తెలిపారు. అమెరికాకు చెందిన జెట్ ఇంజిన్స్ తయారీ కంపెనీ ప్రాట్ అండ్ వైట్నీ ఇంజిన్లను సరఫరా చేయక పోవడంతో 50కి పైగా విమానాలను నేల మీదే ఉంచాల్సి వస్తోందని పేర్కొన్నారు. మే 1న దాదాపుగా 25 ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఆపేశామన్నారు. డబ్బులు లేకపోవడంతో మే 3, 4 తేదీల్లో తాత్కాలికంగా అన్ని సర్వీసులను నిలిపివేశామని ప్రకటించింది. కంపెనీ ప్రయోజనాలను కాపాడుకొనేందుకు ఇలా చేయక తప్పడం లేదు' అని కౌశిక్ తెలిపారు. 2020, జనవరి నుంచి ప్రాట్ అండ్ వైట్నీ ఇంజిన్స్ పనిచేయడం లేదు. పదేపదే మొరాయిస్తున్నాయి. 2022 డిసెంబర్ నుంచి 50 శాతం ఇంజిన్లు పనిచేయడం మానేశాయి. ఎన్నిసార్లు కోరినా ప్రాట్ అండ్ వైట్నీ నుంచి సరైన స్పందన లేకపోవడం, ఇంజిన్లను సమయానికి సరఫరా చేయక పోవడం గో ఫస్ట్ కొంప ముంచింది. సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఆర్డర్‌నూ ఆ కంపెనీ అమలు చేయడం లేదు. 2023, ఏప్రిల్ 27లోపు కనీసం పది ఇంజిన్లను సర్వీస్ చేసి తిరిగివ్వాల్సిందిగా ఆర్బిట్రేషన్ సెంటర్ ఆదేశించింది. అంతేకాకుండా ప్రాట్ అండ్ వైట్నీ కంపెనీ నుంచి రూ.8000 కోట్లకు పైగా పరిహారం ఇప్పించాలని గో ఫస్ట్ అప్పీ చేసింది. కంపెనీ సేవలకు అంతరాయం కలగడంతో మూడేళ్లుగా ప్రమోటర్ గ్రూప్ రూ.3200 కోట్లను పెట్టుబడి పెట్టింది. ఎన్ని చర్యలు తీసుకున్నా ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవడంతో దివాలా చట్టం కింద దరఖాస్తు చేసింది. డీజీసీఏ, కేంద్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది. వరుసగా రెండు రోజులు విమాన సేవలను రద్దు చేస్తున్నట్టు గో ఫస్ట్ ప్రకటించడంతో కస్టమర్లు, ప్యాసెంజర్లు కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీకు ఫిర్యాదులు చేస్తున్నారు. బుకింగ్స్ డబ్బులు రీఫండ్ చేయించాలని కోరుతున్నారు. 'ఎలాంటి కారణాలు లేకుండా మైగో ఎయిర్ టికెట్ బుకింగ్‌ను రద్దు చేశారు. ఉ8 237 విమానం మే 3న పనిచేస్తున్నప్పుడు అధిక ధరలకు విక్రయించిన టికెట్లను రద్దు చేయాల్సిన అవసరం లేదు. ఫ్లైట్ బాగానే ఉన్నప్పుడు టికెట్లు ఎందుకు రద్దు చేయాలి?' అని సోషల్ మీడియాలో కొందరు ప్రశ్నించారు. టికెట్ కొనుగోలుదారులు, ప్యాసెంజర్ల ఫిర్యాదులకు డీజీసీఏ వెంటనే స్పందించింది. మే 3, 4న షెడ్యూలు చేసిన విమాన ప్రయాణాలను రద్దు చేసినట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. కంపెనీ ప్రయాణాలు, టికెట్ల రద్దుకు కారణాలు ముందుగా తమకు తెలియజేయలేదని వివరించింది. నిబంధనలు ఉల్లంఘించడంతో గో ఫస్ట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశామని ప్రకటించింది.

## మ్మెల్యే భవానికి పరామర్శ

**రాజమహేంద్రవరం**

జగన్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అన్యాయాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టి అన్యాయంగా కేసులు బనయిస్తున్నారని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు... మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసులను సిఐడి పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిను కలిసి వారి అరెస్టులను ఖండించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి వెంకట శివరామ రాజు, మాజీ ఎంపీ తోట సీతామహాలక్ష్మి, తణుకు మాజీ ఎమ్మెల్యే అరుమిల్లి రాధాకృష్ణ, మాజీ మంత్రి జవహర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులును వేధింపులు గురి చేస్తూ అన్యాయంగా కేసులు పెడుతున్నారన్నారు. గతంలో తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర తదితరులను కూడా ఇదే విధంగా అన్యాయంగా అరెస్టు చేశారని గుర్తు చేశారు... రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆరోపించారు. కేవలం బెరించడం కోసమే కేసులు పెడుతున్నారని, పెట్టిన కేసులన్నీ నిలబడేవి కాదన్నారు. ఆదిరెడ్డి అప్పారావు అరెస్టులను వారు ఖండించారు..

## సీఎం జగన్ ఫ్లెక్సీ దగ్ధం

**పిఠాపురం**

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన జగనాసుర అవినీతి నేర చరిత్ర కార్యక్రమం పిఠాపురంలో టీడీపీ నేతలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ఆధ్వర్యంలో ర్యాలీగా కార్యకర్తలు బయలుదేరారు. జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలు చింపవద్దంటూ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేసారు. పోలీసులకు తెలుగుదేశం కార్యకర్తలకు తోపులాటతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## పోలీసులు అదుపులో నకిలీ మావోయిస్టులు

**చింతపల్లి**

అల్లూరి జిల్లా జి మాడుగుల మండలంలో ముగ్గురు నకిలీ మావోయిస్టులు పోలీసులకు దొరికిపోయారు. వీరంతా జి మాడుగుల పరిధిలో ఐదుగురు వ్యక్తులు నకిలీ మావోయిస్టులుగా చాలా మనీ చేస్తూ కాంట్రాక్టర్లను గ్రామ పెద్దలను నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదే క్రమంలో ఆలగం బ్రిడ్జి కాంట్రాక్టర్ కొంతమంది సర్పంచులు ద్వారా బెదిరింపులతో కాంట్రాక్టర్ 30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్ట్ సంబంధించిన మిషన్లను కాల్చివేసి కాంట్రాక్టర్ ను చంపేస్తామని బెదిరించారు. ప్రాణ భయంతో కాంట్రాక్టర్ ఈనెల 30న ఐదు లక్షలు రూపాయలు ఇవ్వటానికి, సర్పంచ్ లువా సింగ్ మధ్యవర్తిగా పంపించాడు. నకిలీ మావోయిస్టులు దానికి తిరస్కరించి ఇస్తే 30 లక్షలు ఇవ్వాలి లేదంటే తను చంపేస్తామని బెదిరించారు. ప్రాణ భయంతో కాంట్రాక్టర్ పోలీసులను ఆశ్రయించాడు. మే ఒకటో తేదీ సాయంత్రం జి. మాడుగుల సిఐ, ఎస్ఐ అలగం బ్రిడ్జి వద్ద మాటువేసారు. అక్కడికి వచ్చిన నకిలీ మావోయిస్టుల్లో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్ఆరు. మిగతా ఇద్దరు పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోయారునిందితులను నకిలీ మావోయిస్టులని పోలీసులు నిర్దారించారు. వారినుంచి 45000 నగదు, మూడు సింగిల్ బ్యారెల్ తుపాకీలు. మూడు మొబైల్ ఫోన్స్, మూడు ఆలివ్ గ్రీన్ దుస్తులు, ఒక తపంచా, ఒక ఎయిర్ పిస్టల్, మూడు వాకి టాకీలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

## విశాఖ లో దారుణ హత్య

**విశాఖపట్నం**

విశాఖలో ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. ఇద్దరు వ్యక్తులు, ఒక రౌడీషీట్ షీటర్ మధ్య ఘర్షణ హత్యకు దారి తీసింది. ఆ ఇద్దరు వ్యక్తులు కలిపి రౌడీషీటర్ ని హత్య చేసినట్టుగా సమాచారం. ఇద్దరు నిందితులు ఆరిలోవ పోస్ట్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయారు. రౌడీ షీటర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. అరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అధికారి ఇంటిపై ఏసీబీ దాడులు

**విజయవాడ**

విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం సూపరిండెంట్ వాసా నగేష్ ఇంటిపై వినీతి నిరోధక శాఖ సోదాలు జరిపింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు విజయవాడలోని కుమ్మరిపాలెంలోని లోటస్ లెజెండ్ అపార్ట్మెంట్, ఫ్లాట్ నంబర్ ఎఫ్-34లోని నివాసం, తూర్పుగోదావరి ఉ పశ్చిమగోదావరి జిల్లాల్లోని మరో 6 చోట్ల (భీమడోలు, ద్వారకా తిరుమల, నిడదవోలు) దుర్గా దేవాలయంలోని ఏఓ కార్యాలయంతో పాటు ఏఓ బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

## నీటికోసం ఖాళీ బిందేలతో నిరసన

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం బి. చెర్లోపల్లె గ్రామంలో గత వారం రోజుల నుంచి తాగడానికి గుక్కెడు నీళ్లులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు...మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రగొండ పాలెం నియోజక వర్గం లో తరచు ఎదురు అవుతున్న మంచి నీటి సమస్యను ప్రజా ప్రతినిధులకు, అధికారుల దృష్టి కి తీసుకువెళ్లిన పట్టించుకోక పోవడం తో చేసేది లేక శ్రీశైలం టు మార్కాపురం రోడ్డు పై బైఠాయించి ఖాళీ బిందెలతో గ్రామస్తులు నిరసన తెలిపారు.

ప్రజా తపన
prajathapana.com

# కర్ణాటకపై ప్రధాన పార్టీల గురి

## సెంటిమెంట్ తో అస్త్రాలు, శస్త్రాలు చేసుకుంటున్న పార్టీలు

**బెంగళూరు :**

ఏ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగినా రాష్ట్రమంతా ఒక ఎత్తు రాష్ట్ర రాజధానిలో ఫలితం ఒక ఎత్తు అని భావిస్తారు. ఇది కాస్మోపాలిటన్ నగరాలు రాజధానిగా ఉన్న రాష్ట్రాలలో అయితే మరి ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు మహారాష్ట్రలో ముంబై, తమిళనాడులో చెన్నై, బెంగాల్‌లో కోల్‌కతా, తెలంగాణలో హైదరాబాద్. ఇదే కోవలో ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న కర్ణాటకలో బెంగుళూరు. ఇలా రాజధాని పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో వెల్లడయ్యే ఫలితం కీలకంగా ఉంటుంది. రాష్ట్రాన్ని గెలవాలంటే ముందుగా రాజధానిని గెలవాలని రాజకీయ పార్టీలు భావిస్తాయి. దానికి అనుగుణంగా వ్యూహాలు రచిస్తాయి. కాస్మోపాలిటన్ నగరాలలో ఆ రాష్ట్ర ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి ఉద్యోగాల నిమిత్తం, వ్యాపారాల నిమిత్తం వచ్చే స్థిరపడిన వారు కూడా పెద్ద సంఖ్యలో ఉంటారు. హైదరాబాద్ మహా నగరాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఇక్కడ తెలంగాణ ప్రజలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఉంటారు. తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాల ప్రజలతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ, హిందీ, పంజాబీ, గుజరాతీ తదితర భాషలు మాట్లాడే ప్రజలు కూడా లక్షల సంఖ్యలో హైదరాబాదులో స్థిరపడ్డారు. సరిగ్గా ఇదే పరిస్థితి బెంగళూరు మహానగరానిది. ఐటి రంగం విపరీతంగా అభివృద్ధి చెందిన బెంగళూరులో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వీరందరి మన్ననలు పొందడం అక్కడ హోరాహోరీ తలపడుతున్న బిజెపి, కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్ పార్టీలకు అత్యంత కీలకంగా మారింది. కర్ణాటకలో అధికార పీఠానికి దగ్గరి దారులు బెంగుళూరు మహానగరం లోనే ఉన్నాయి. ఆ విషయం ప్రధాన పార్టీలకు బాగా తెలుసు. దాంతో ఈ సిలికాన్ సిటీలో పట్టు సాధించేందుకు బిజెపి, కాంగ్రెస్ యథాశక్తి ప్రయత్నిస్తున్నాయి. గడచిన పలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే బెంగుళూరు మహానగరంలో అత్యధిక సీట్లు గెలిచిన పార్టీయే కర్ణాటకలో అధికారంలోకి వస్తుందని ఈజీగా బోధపడుతుంది. బెంగళూరు మహానగరం పరిధిలో మొత్తం 28 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 224 అసెంబ్లీ సీట్లు ఉండగా పది శాతం కంటే ఎక్కువ సీట్లు రాజధాని బెంగుళూరు లోనే ఉండడం విశేషం. 12 శాతం అంటే బెంగళూరులో వున్న 28 అసెంబ్లీ స్థానాలలో అత్యధిక సీట్లు నెగ్గాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. అయితే బెంగుళూరు సిటీలో ప్రతిసారి ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతూ వస్తుంది. ఇది ప్రధాన పార్టీలకు కొద్దిగా ఆందోళన కలిగించే అంశమే. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవడానికి కారణం ఈజీగానే బోధపడుతుంది. బెంగుళూరు మహానగరంలో రాష్ట్రేతరులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరికి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన పెద్దగా పట్టదు. దాంతో సహజంగానే వీరు రాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు పెద్దగా ఆసక్తి చూపరు. అదే సమయంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంలో వీరు పెద్ద సంఖ్యలో ఓటు వేసేందుకు ముందుకు రావడం విశేషం. 2013 ఎన్నికల్లో బెంగుళూరు మహానగరం పరిధిలో 55.08% ఓటింగ్ నమోదయింది. ఐదేళ్ల తర్వాత 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఓటింగ్ శాతం 48.03% పడిపోయింది. ఇప్పుడు రాష్ట్ర రాజధానిలో ఓటింగ్ శాతం పెంచే విషయంలో ప్రధాన పార్టీలన్నీ ముమ్మర ప్రయత్నం చేస్తున్నాయి. ఎన్నికల కమిషన్ కూడా ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ఈ చర్యలు ఏ మేరకు ప్రభావం చూపుతాయో ఇప్పుడే చెప్పలేము. గత మూడు అసెంబ్లీ ఎన్నికల తీరుతన్నులను పరిశీలిస్తే 2008 లో బెంగళూరు మహానగరం పరిధిలోని 28 అసెంబ్లీ సీట్లలో బిజెపి 17, కాంగ్రెస్ పార్టీ 10 సీట్లు గెలుచుకున్నాయి. జేడీఎస్ ఒక్క స్థానానికి పరిమితమైంది. ఆనాటి ఎన్నికల్లో బిజెపి తొలిసారి దక్షిణభారతంలో ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత సాధించింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13, బీజేపీ 12, జేడిఎస్ మూడు సీట్లలో గెలుపొందాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. సిద్ధరామయ్య తొలిసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బెంగుళూరు మహానగరంలో కాంగ్రెస్ పార్టీదే పట్టు కొనసాగింది. కాంగ్రెస్ 15 సీట్లలో గెలుపొందగా బిజెపి 11, జేడిఎస్ రెండు స్థానాలను దక్కించుకున్నాయి. ఆనాటి ఎన్నికల తర్వాత కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఆ ప్రభుత్వం కేవలం 14 నెలలకే పడిపోయింది. 2019లో కాంగ్రెస్, జెడిఎస్ సభ్యులు పెద్ద సంఖ్యలో బిజెపిలోకి ఫిరాయించడంతో 15 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. 15 సీట్లకు ఉప ఎన్నికలు జరిగితే బిజెపి ఏకంగా 12 సీట్లలో విజయం సాధించింది. అసెంబ్లీలో బలం పెంచుకుంది. దాంతో బెంగుళూరు మహానగరం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించే బిజెపి శాసనసభ్యుల సంఖ్య 15 కు పెరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య 11 కు పడిపోయింది. ఆ తర్వాత మూడున్నర ఏళ్ల పాటు బిజెపి ప్రభుత్వం స్థిరంగా కొనసాగింది. తాజా ఎన్నికలలో బెంగుళూరు మహానగర ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తి రేపుతుంది. బెంగుళూరు మహానగరం ఎంత అభివృద్ధి చెందినా సమస్యలు కూడా అదే స్థాయిలో పెరుగుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య బెంగుళూరు నగర వాసులను వేధిస్తోంది. మౌలిక వసతుల లేమి వంటి సమస్యలు కూడా ఈ కాస్మోపాలిటన్ సిటీలో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎవరు అధికారంలోకి వచ్చిన మహానగర సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారన్నది బెంగుళూరు వాసుల ప్రధానమైన ఆరోపణ. బెంగళూరు మహానగరంలో 15 నుంచి 25 శాతం వరకు ఓటర్లు కులమతాలకు అతీతంగా తటస్థంగా ఉంటారు. ఇలా తటస్థంగా ఉన్న వారిని తమ వైపు తిప్పుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు యథాశక్తి ప్రయత్నం చేస్తున్నాయి. బిజెపి అవినీతి పాలన వైఫల్యాలు కుంభకోణాలను ప్రచారం చేస్తూ నగరవాసులను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారు. శాంతి నగర, సర్వజ్ఞనగర వంటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని తాజా అంచనాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ చరిత్రను ఎండగడుతూ బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాన మోదీ కాంగ్రెస్ నేతల రక్తంలోనే 85 శాతం కమిషన్ వుందనడం రాజకీయంగా కలకలం రేపింది. మరోవైపు తటస్థ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కమలనాథులు ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు కాంగ్రెస్, జెడిఎస్ పార్టీల నుంచి వచ్చి చేరిన ఎమ్మెల్యేలతో బెంగుళూరు మహా నగరంలో భారతీయ జనతా పార్టీ ప్రస్తుతానికి బలంగా కనిపిస్తోంది. అయితే ఓటరు అంతరంగం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేము. మే పదవ తేదీన జరగనున్న పోలింగ్‌లో ఓటరు తీర్పు ఎలా ఉంటుందో అన్నది వెల్లడవుతుంది. అయితే ఓటరు తీర్పు బయటపడేది మాత్రం మే 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు తర్వాతే.

# నీరా కేఫ్ రెడీ...

**హైదరాబాద్:**

పోషక విలువలతో నిండిన సాఫ్ట్ డ్రింక్ నీరా. దీనిలో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో. అందుకే తెలంగాణ ప్రభుత్వం నీరా కేఫ్ అండ్ ఫుడ్ కోర్టు ప్రారంభించింది. నెక్లెస్ రోడ్ లో ఈ నీరా కేంద్రం ఏర్పాటయింది. రాష్ట్రంలో ఇదే మొట్టమొదటి నీరా కేఫ్. ఆ పానీయానికి అంత ప్రాధాన్యతను ఎందుకిస్తున్నారు? అసలు ఏంటది? కల్లు, నీరా ఒక్కటేనా? నీరా అనేది ఒక పానీయం. తాటి చెట్టు నుంచి దీన్ని తీస్తారు. తాటి చెట్టు గెలల నుంచి ద్రవం స్రవిస్తుంది. అదే నీరా. దీన్ని సేకరించి పులియబెడితే కల్లుగా మారుతుంది. పులియకుండా సేకరిస్తే అది నీరా. దీన్ని సూర్యోదయానికి ముందే తాటి చెట్టు నుంచి సేకరిస్తారు. ఎంతో రుచిగా, పోషకాలతో నిండి ఉంటుంది. దీన్ని హెల్త్ డ్రింక్‌గా భావిస్తారు. కల్లులో మత్తు ఇచ్చే లక్షణాలు ఉంటాయి. కానీ నీరాలో అలాంటి లక్షణాలు ఏమీ ఉండదు. ఆల్కహాల్ కంటెంట్ జీరో శాతం. అందుకే దీన్ని ఎవరైనా తాగొచ్చు. నీరా పానీయాన్ని ఎక్కువ రోజులు పాటు నిల్వ చేయలేరు. చాలా త్వరగా ఇది పాడైపోతుంది. అందుకే తెలంగాణ నీరా తాటి ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ రెండున్నర ఏళ్లుగా కష్టపడి నీరాను శాస్త్రీయ పద్ధతిలో ఎక్కువ రోజులు ఎలా నిల్వ చేయాలో కనిపెట్టింది. అందుకే ఇప్పుడు నీరా కేఫ్ ప్రారంభించింది తెలంగాణ ప్రభుత్వం. నీరా ఆరోగ్య పానీయం. ఇది జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పచ్చకామెర్లు వంటివి రాకుండా అడ్డుకుంటుంది. దీనిలో గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా తక్కువ కాబట్టి మధుమేహ రోగులు కూడా నీరాను తాగొచ్చు. అమినో ఆమ్లాలు, విటమిన్ సి, బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే పానీయం ఇది. శక్తినిచ్చే ఎనర్జీ డ్రింక్. వేసవిలో నీరా తాగితే వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తీరుస్తుంది. అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. కంటి చూపును మెరుగుపరుస్తుంది. నీరాలో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు పొట్ట ఆరోగ్యాన్ని కాపాడతాయి. సహజ పానీయాల్లో ఒకటైనా నీరాను పిల్లలు, పెద్దలు కూడా తాగవచ్చు. దీనిలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఆయుర్వేదంలో కూడా నీరా పానీయం గురించిన ప్రస్తావన ఉంది.

## విశాఖ ఉక్కుకోసం విపక్షాల అందోళన

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో విశాఖ ఉక్కుకు మద్దతుగా విపక్షాలు ఆందోళనకు దిగాయి.. విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక అధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో వామపక్షాలు రాస్తారోకోను నిర్వహించారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయద్దంటూ డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ రోడ్డుపైనే భైఠాయించి ఆందోళనకు దిగటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్సులు కూడా రోడ్డుపై నిలిచి పోవటంతో ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు. దీంతో పోలీసులు వామపక్షాల నేతలను అక్కడి నుంచి పంపించి వేశారు.. ఉద్యమం మీద ప్రభుత్వం పోలీసులను ప్రయోగించటం సరైనది కాదని వామపక్షాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కుపై కేంద్రం దిగి వచ్చే వరకూ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## లంచం అడిగారని రైతు దీక్ష

**ఒంగోలు**

పొలం ఆన్లైన్ చేయాలంటే డబ్బులు ఇవ్వాలంటూ రెవిన్యూ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారంటూ ప్రకాశం జిల్లా కురిచేడు తహాసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ రైతు నిరసన దీక్ష చేపట్టాడు. కార్యాలయం చుట్టూ తన కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని రైతు కంభంపాటి దేవసాయం కన్నీటి పర్యంతమయ్యాడు... తమ పొలం ఆన్లైన్ చేయాలంటే డబ్బులు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు డిమాండ్ చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట పడుకుని నిరసన తెలిపాడు.

## బీటీ యూనిర్సిటీగా పట్ల హర్షం

**మదనపల్లె**

డాక్టర్ అనీబిసెంట్ కళాశాల యూనివర్సిటీగా రూపాంతరం చెందడం, . పూర్వ విద్యార్థులుగా ఎంతో సంతోషంగా ఉందని బిటి కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.

బుధవారం ప్రెస్క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిటి కళాశాల పూర్వ విద్యార్థులు అసోసియేషన్ అధ్యక్షులు మార్పురి శశిధర్ నాయుడు, గౌరవ అధ్యక్షులు మార్పురి సుధాకర్ నాయుడు, సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ వేణు గోపాల్, కమిటీ సభ్యులు ఉదయ్ కుమార్, గంగారపు రామదాస్ చౌదరి, బోర్వెల్ సుధాకర్, రాజ్ భవన్ రాజా, నారాయణ, జయనారాయణ రెడ్డి, యు. రెడ్డి సుబ్రమణ్యం పాల్గొన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన బిటి కళాశాలను యూనివర్శిటీగా మార్చడానికి ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా వుందని అన్నారు. సహకరించిన ఎంపి, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం...

**ఖమ్మం :**

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్ బండ్‌పై విశ్వ విఖ్యాత నట సార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు.. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 54 అడుగుల భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. జూనియర్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లుగా తెలుస్తోంది. ఎన్.టీ. రామారావు శత జయంతి సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి మే 28న యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఆవిష్కరణ చేసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎన్టీఆర్ ను ఆయన నివాసంలో కలిసి విగ్రహావిష్కరణ ప్రారంభానికి సంబంధించి ఏర్పాట్ల పై వారు చర్చించారు. మే 28న శ్రీకృష్ణుని అవతారంలో ఎన్టీఆర్ పర్యాటకులను ఆకర్షించనున్నారు. ఇప్పటికే విగ్రహం తయారు పూర్తయింది. మే 28న పండుగ వాతావరణంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భారీ విగ్రహ ఆవిష్కరణను చేయనున్నారు. బేస్‌మెంట్‌తో కలిపి 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహంలో తల భాగం ఐదు అడుగులు, కాళ్ల భాగం ఐదు అడుగులు ఇంకా మొత్తం శరీర భాగం ఎత్తు మాత్రమే 45 అడుగులుగా ఉండనుంది. ఎటు చూసినా 36 అడుగుల పొడవు వెడల్పులతో వెయ్యి అడుగుల విస్తీర్ణం ఉండే బేస్‌మెంట్? పైన ఈ విగ్రహాన్ని అమర్చనున్నారు. రూ. 2.3 కోట్ల వ్యయం కానున్న ఈ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను పొందడంలో రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవ చూపారు. అవసరమయ్యే నిధులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తానా సభ్యులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపాంవేత్తలు, ఎన్నారైలు సహకరిస్తున్నారు. హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ మధ్యలో బుద్దుని విగ్రహం మాదిరే.. ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్‌పై శ్రీకృష్ణుడి రూపంలో ఈ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. బేస్‌మెంట్‌తో కలిపి 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహం ఎటు



చూసినా.. 36 అడుగుల పొడవు వెడల్పుతో వెయ్యి అడుగుల విస్తీర్ణం ఉండే బేస్‌మెంట్?పై అమర్చనున్నారు. హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ మధ్యలో బుద్దుని విగ్రహం మాదిరే.. ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్‌పై శ్రీకృష్ణుడి రూపంలో ఈ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. బేస్‌మెంట్‌తో కలిపి 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహం ఎటు చూసినా.. 36 అడుగుల పొడవు వెడల్పుతో వెయ్యి అడుగుల విస్తీర్ణం ఉండే బేస్‌మెంట్?పై అమర్చనున్నారు. ఎన్టీఆర్ విగ్రహంతో ఖమ్మం నగరానికి ఓ పర్యాటకంగా మరింత గుర్తింపు రాబోతోంది.

### పెద్ద ప్లాన్ లో పువ్వాడ

ట్యాంక్‌బండ్‌పై శ్రీకృష్ణుని అవతారంలో సినీయర్ ఎన్టీఆర్ పర్యాటకులను ఆకర్షించనున్నారు. ఇప్పటికే విగ్రహం తయారు పూర్తై.. తరలింపునకు రంగంసిద్ధమైంది. మే 28న పండుగ వాతావరణంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ భారీ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహంలో తల భాగం ఐదు అడుగులు, కాళ్ల భాగం ఐదు అడుగులు ఇంకా మొత్తం శరీర భాగం ఎత్తు మాత్రమే 45 అడుగులుగా ఉండనుంది. ఎటు చూసినా 36 అడుగుల పొడవు వెడల్పులతో వెయ్యి అడుగుల విస్తీర్ణం ఉండే బేస్‌మెంట్‌పైన ఈ విగ్రహాన్ని అమర్చనున్నారు. రూ. 2.3 కోట్ల వ్యయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే.. ఆ నిధులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తానా సభ్యులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఎన్నారైలు సమకూర్చారు. ఇప్పటికే ఖమ్మం జిల్లా పాలిటిక్స్ హాట్ హాట్‌గా మారాయి. అటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెబల్ మారటంతో పార్టీ అధిష్ఠానం ఆయనను సస్పెండ్ చేసింది. దీంతో.. పార్టీ శ్రేణులు రెండుగా విడిపోయారు. మరోవైపు... ఈసారి ఎన్నికల్లో ఒక్క బీఆర్ఎస్ నేతను కూడా అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వనూ అంటూ పొంగులేటి శపథం కూడా చేశారు. దానికి తోడు ప్రస్తుతం జిల్లాలో బీఆర్ఎస్‌కు కూడా కొంత గడ్డు పరిస్థితే ఉందని గ్రౌండ్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఈ సమయంలో.. జిల్లాలో ముందు నుంచి ఉన్న టీడీపీ మద్దతుదారులను పక్కకు వెళ్లనీయకుండా.. బీఆర్ఎస్ పెద్ద స్కెచ్చే వేసిందని చర్చలు సాగుతున్నాయి. పువ్వాడ, నామా కూడా టీడీపీ నుంచి వచ్చిన నేతలే కావటంతో.. ఇటు అన్నగారి విగ్రహం పెట్టటం.. దాని ఆవిష్కరణకు జూనియర్‌ను తీసుకురావటం.. ఇవన్నీ తెలుగుతమ్ముళ్ల మద్దతును కాపాడుకునేందుకేనంటూ ప్రచారం సాగుతోంది.

# గులాబీ హ్యాట్రిక్ ఆశలు

**హైదరాబాద్ :**

తెలంగాణలో హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా అధికార బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోంది. షెడ్యూలు ప్రకారం ఈ ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాల పేరుతో జనానికి మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తోంది ఃఖీా. ఇటీవల జరిగిన సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. గెలుపు కోసం ఏం చేయాలనేదానిపై నేతలకు క్లారిటీ ఇచ్చారట. మరోవైపు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఃఖీా ఎమ్మెల్యే లేని చోట ఇంఛార్జ్‌లను నియమించాలని సూచించారు కేసీఆర్. ఈ నియామక ప్రక్రియ రెండు మూడు నెలల్లో పూర్తిచేయాలని చెప్పారని టాక్. తెలంగాణలో ప్రస్తుతం ఓఎఓ మినహా ఎనిమిది నియోజకవర్గాల్లో ఃఖీాకు ఎమ్మెల్యే లు లేరు. దీంతో ఎవరికి ఇక్కడ ఇంఛార్జ్‌లుగా అవకాశం దక్కుతుందన్న చర్చ మొదలైంది.ఇక?అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగుతాయి.దీంతో అసెంబ్లీ నియోజకవర్గానికి ఇప్పుడు నియామకం అయ్యే ఇంఛార్జిలే అభ్యర్థులు అవుతారా?అన్న చర్చ మొదలైంది. ప్రస్తుతం బిజెపితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట?వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలని అనుకుంటోంది అధికార పార్టీ. సికింద్రాబాద్ కంటోన్మెంట్, దుబ్బాక, గోషామహల్ నియోజకవర్గంపై ఆశలు పెట్టుకున్నారు గులాబీ ఆశావహులు. ఇప్పటికే సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు మొదలయ్యాయి. ఇక దుబ్బాక అసెంబ్లీపై ఫోకస్ పెట్టారు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి. ఇప్పటికే హుజురాబాద్ అసెంబ్లీ నియోజవర్గానికి ఇంఛార్జిని నియమించారు అధినేత కేసీఆర్. ఇలా ఇప్పటి నుంచే ఆయా నియోజకవర్గాలకు ఇంఛార్జిలను నియమిస్తే అక్కడ పార్టీ గాడిలో పడుతుందన్న ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నట్టుగా సమాచారం. అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట ఇంచార్జ్‌ల నియామకం ఆలోచన గులాబీ పార్టీలో హాట్ టాపిక్ అయ్యింది. మరి ఇంఛార్జులుగా ఛాన్స్ దక్కించుకున్న వారు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులు అవుతారా?లేదా?అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# నల్గొండలో పతంజలి ప్లాంట్

**నల్గొండ :**

నల్గొండ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ కంపెనీని గతంలో రుచి సోయా ఇండస్ట్రీస్ లిమిటెడ్ అని పిలిచేవారు.రూ. 1,050 కోట్ల మూలధన పెట్టుబడితో ఉప్పలంచ గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ వస్తుందని పతంజలి ఫుడ్స్ ఆదివారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది.
1986లో స్థాపితమైన పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ భారతదేశంలోని పామాయిల్ తోటలతో సహా మొత్తం వాల్యూచైన్ అంతటా ఉనికిని కలిగి ఉండి వంట నూనెల వ్యాపారంలో కీలకమైనా వాటా దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో కూడా పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో ప్రారంభమైన తెలంగాణ ఫుడ్ కాన్‌క్లేవ్-2023లో పలు కంపెనీలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన, విస్తరణకు సంబంధించి దాదాపు 7,217 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు జరిగాయి. పామాయిల్ ప్రాసెసింగ్, ఇథనాల్, ఐస్ క్రీమ్, పాలపొడి, మొక్క జొన్న ప్రాసెసింగ్, చేపల పెంపకం, చికెన్ ప్రాసెసింగ్, స్నాక్స్ తయారీ, పోర్క్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమల స్థాపనకు పలు కంపెనీలు ముందుకొచ్చాయి.

# కాంగ్రెస్ లో నయా జోష్

**హైదరాబాద్ :**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 8న ప్రియాంకగాంధీ హైదరాబాద్ పర్యటనకు రానున్నట్లు సమాచారం. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న నిరుద్యోగ నిరసన సభలో ప్రియాంకగాంధీ పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 5 లేదా 6న ఈ సభ నిర్వహించాలని టీ కాంగ్రెస్ ముందుగా నిర్ణయం తీసుకుంది. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సభను 8వ తేదీకి వాయిదా వేశారు.ప్రస్తుతం కర్ణాటక ఎన్నికల ప్రచారం హోరాహోరీగా జరుగుతోంది. ఈ నెల 8న అక్కడ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడనుంది. దీంతో కర్ణాటక నుంచి ఢిల్లీకి తిరిగి వెళ్లే సమయంలో ప్రియాంకగాంధీ హైదరాబాద్‌లో పర్యటించనున్నట్లు టీపీసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంపై టీ కాంగ్రెస్ పోరాటం చేస్తోంది. అందులో భాగంగా జిల్లాల్లో నిరుద్యోగ నిరసన సభలు నిర్వహిస్తోంది. ఇటీవల నల్లగొండలో ఈ సభ నిర్వహించగా.. ఇప్పుడు సురూర్‌నగర్‌లో సభకు టీ కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తోంది.ఈ సభలో ప్రియాంకగాంధీ పాల్గొనన్నట్లు సమాచారం. ఇవాళ టీపీసీసీ ముఖ్యనేతలతో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు థాక్రే జూమ్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రియాంకగాంధీ పర్యటనపై చర్చించనున్నారని తెలుస్తోంది. నిరుద్యోగ నిరసన సభ ఏర్పాట్లపై నేతలతో చర్చించనున్నారు. ప్రియాంకగాంధీ తెలంగాణ పర్యటనకు వస్తారని ఎప్పటినుంచో ప్రచారం జరుగుతోంది. కానీ కర్ణాటక ఎన్నికల ప్రచారం ఉన్నందువల్ల వాయిదా పడుతూ వస్తోంది. ప్రియాంక గాంధీని తెలంగాణకు తీసుకురావాలని టీపీసీసీ నేతలు ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తోన్నారు. అందులో భాగంగా కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆమెను తెలంగాణలో కూడా పర్యటించాలని నేతలు కోరారు. దీంతో తెలంగాణకు వచ్చేందుకు ప్రియాంకగాంధీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరో కొద్ది నెలల్లో జరగనున్న వేళ.. ప్రియాంకగాంధీ రాకతో టీ కాంగ్రెస్‌లో కొత్త జోష్ వస్తుందని ఆ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రేవంత్, భట్టి పాదయాత్ర లతో కాంగ్రెస్ కాస్త పుంజుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ జోష్‌ను ఇలాగే కంటిన్యూ చేయాలని టీపీసీసీ నేతలు భావిస్తున్నారు. రేవంత్ పాదయాత్ర ఇప్పటికే ముగియగా.. ప్రస్తుతం భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగుతోంది. మరోవైపు సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా తాను పాదయాత్ర చేస్తానని, ఏఐసీసీ అనుమతి కోరతానని చెప్పారు. పార్టీ సీనియర్ నేతలందరూ ఏకతాటిపైకి వస్తుండటంతో హస్తం శ్రేణుల్లో నయా జోష్ కనబడుతోంది.

# అంధకారంలో నరసాపురం ఆసుపత్రి

**నరసాపురం**

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం అంధకారం నెలకొంది. ఆసుపత్రిలో విద్యుత్తు సరఫరా లైన్లు షార్టుసర్క్యూట్తో కాలిపోయాయి. దీంతో సాయంత్రం ఐదుగంటల సమయంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. స్పందించిన ఆసుపత్రి ఇన్చార్జి పర్యవేక్షకుడు కేఎస్ త్రిమూర్తులు, వైద్య సిబ్బంది జనరేటర్ విద్యుత్తు సరఫరాకు ప్రయత్నించారు. అయినా ఫలితంలేదు. ఆసుపత్రికి చెందిన ఎలక్ట్రిషియన్ వారానికి మూడ్రోజులు ఇక్కడ, మూడ్రోజులు తణుకులోని ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత మూడ్రోజులు ఆ ఉద్యోగి తణుకులో విధులు నిర్వహిస్తుండటంతో ఇక్కడ ఎవరూ లేరు. అధికారులు ప్రయివేటు వ్యక్తులతో మరమ్మతులు చేయించారు. దీనికి విద్యుత్తుశాఖ పట్టణ ఏ ఈ కె. ప్రభాకరరావు సిబ్బందితో కలిసి వచ్చి సహకారం అందించారు. రాత్రి పదిగంటల వరకూ విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ జరగలేదు. ఆసుపత్రిలో ఏడుగురు బాలింతలు, వారి చిన్నారులు, మరో 13మంది ఇన్పేషెంట్లు ఇక్కడ చికిత్స పొందుతున్నారు.

## భారత రాజ్యాంగ గ్రందాన్ని ప్రతీ పౌరునికి పంపిణీ చేయాలి

### కలెక్టర్ కు ధర్మ సమాజ్ పార్టీ వినతిపత్రం

**పెద్దపల్లి**

అణగారిన వర్గాల విముక్తి దిశగా అంబేద్కర్ సిద్ధాంత భూమికతో బహుజ రాజ్యాధికారం కోసమే డాక్టర్ విశారదన్ మహరాజ్ ధర్మ సమాజ్ పార్టీ స్థాపించినట్లు డీఎస్పీ జిల్లా కన్వీనర్ కనకం గణేష్ ,కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ తెలిపారు.ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని జిల్లా కలెక్టరేట్ లో పరిపాలన అధికారి కె.వై.ప్రసాద్ కు వినతిపత్రం అందజేసి కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ బిడ్డలను చదువుకోనిస్తే నేడు వాళ్లు ఇప్పటికి అమెరికాలో చక్రం తిప్పే వాళ్లని అన్నారు.సీఎం కేసీఆర్ కుల,కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మండి పడ్డారు. కూలీలుగా బహుజన బిడ్డలు రక్తాలు ధారబోస్తుంటే ఇక్కడ దొరలు పాలన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపై తెలంగాణ గడ్డపై నుంచి మొదలుపెట్టి అన్ని రాష్ట్రాల్లో తమ పార్టీని విస్తిరస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికలలో అన్ని నియోజకవర్గాల్లోనూ ధర్మ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుంటే రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కమిటీ సభ్యులు కండే రవీందర్, అవునూరి సతీష్ ,మండలాల ఉపాధ్యక్షులు ఎదుల్ల శంకరయ్య , మండల నాయకులు శనిగరం కృష్ణ,శనిగరం రాము, ఓదెల మండల నాయకులు రామంచ సదయ్య, కాదాసి రమేష్ , బీసీ నాయకులు సురేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కల్లంలో నీళ్లు రైతుల కళ్లలో కన్నీళ్లు

**పెద్దపల్లి :**

అకాల వర్షాలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. చేతికి అంది వచ్చిన పంట నీళ్ల పాలైంది... ఆరుగాలం పండించిన పంట ఒక్కసారిగా నేలపాలవుతుంటే ఏమి చేయలేక చేతలుడిగి చూస్తుండి పోవడం రైతుల వంతవు తున్నది.. భరోసా కలిపించాల్సిన ప్రజాప్రతినిధులు ఇదే అదనుగా రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం వచ్చే ఎన్నికల గెలుపు కోసం తండ్లా డుతున్నది. ప్రతిపక్షాలు గ్రూపు రాజకీయాలతో పోరాటం చేస్తున్నాయి. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించిన అధికార పక్షం ప్రజా ప్రతినిధులకు తెలియదా అకాల వర్షాలు పడితే రైతు దుస్థితి ఏంటని ఓ పక్క వాతావరణ శాఖ ముందస్తు వర్ష సూచనలు హెచ్చరికలు చేసినా అధికారులు పెడ చెవిన పెట్టిన ఫలితమే నా వేల ఎకరాల్లో నష్ట పోయిన వరి, మొక్క జొన్న తదితర పంటలు. మంత్రులు ఎన్ని వీడియో కాన్ఫరెన్స్ లు పెట్టినా ముందస్తు అంచనా లేని అధికారుల లోపమే అని ప్రజాప్రతినిధులు ఆరోపణలు చేస్తున్నారు. కాదు తాము అన్ని వివరాలు అందించిన పై స్థాయి అధికారులు స్పందన లేదన్నది వీరి వాదన. ఏది ఏమైనా రైతులు మాత్రం రోడ్డు మీద పడ్డారు. తడిచిన ధాన్యం మొలకలు వస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తున్న ప్రజాప్రతినిధులకు ఎందుకు అర్థం కావడం లేదో కొనుగోలులో జాప్యానికి కారణాలు. రైతులకు సరైన వసతులు కల్పిస్తే ఇంత నష్టం జరిగేది కాదని. అప్పులు చేసిన రైతులు, కౌలు రైతులకు బతికే మార్గానికి భరోసా కల్పించే వారు ఎవరు వస్తారని. ఎదురు చూస్తున్న వారి కన్నీళ్లు తుడిచే వారు ఎవరని... రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి తలో చేయి వేసి ఆదుకుంటామని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న రైతుల బాంధవుడు ఎవరో వేచి చూద్దాం.

# శివకుమార్ కు మహానంది అవార్డు

**పెద్దపల్లి**

ఆధ్యాత్మిక సేవా రంగంలో సేవలు అందించినందుకు పెద్దపల్లి పట్టణానికి చెందిన పురోహితుడు వుమ్మాడి శివకుమార్ కు జాతీయస్థాయి మహానంది అవార్డును ప్రధానం చేశారు.ఆదర్శకళా నిలయం సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ కళామందిరంలో మహాసభ అధ్యక్షులు,షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ చేరాల ప్రకాష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మహానంది జాతీయ స్థాయి అవార్డును టీవి సీరియల్ నటీ నటులు దేవజ్ఞ శర్మ,పూర్ణిమ,జ్యోతీ రెడ్డి,సత్యల చేతుల మీదుగా పెద్దపల్లి పట్టణ పురోహితుడు వుమ్మాడి శివకుమార్ ను వీరశైవ పురోహిత రత్నతో సత్కరించి మహానంది జ్ఞాపికతో పాటు ప్రసంశా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వుమ్మాడి



శివకుమార్ మాట్లాడు తూ జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సమాజంలో చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి తనకు మహానంది ఆవార్డు పొందడం పట్ల తనపై మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు.వుమ్మాడి శివకుమార్ అవార్డు రావడంపట్ల పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.శుభాకాంక్షలు తెలియజేశారు

# ఉత్తరాంధ్రకు చంద్రబాబు ఎం చేశారో చెప్పాలి

**విశాఖపట్నం**

చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాలనలో ఉత్తరాంధ్రను నాశనం చేశారని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.రామాయపట్నం పోర్టుకి, భోగాపురం ఎయిర్ పోర్ట్ కి తానే శంకు స్థాపన చేశానని గొప్పలు చెప్పుకుంటు న్నారని చంద్రబాబు ఇకనైనా అసత్యా లు మానుకోవాలని మంత్రి హితువు పలికారు. 2019లో ఎన్నికల నోటిఫికేష న్ కు కేవలం నెల రోజులు ముందు శంకుస్థాపన చేసి బాబు చేతులు దులు పుకున్నాడు. భోగాపురం ఎయిర్పోర్ట్ లోని రన్వేకి సంబంధించిన 40 ఎకరాల భూమి కోర్టు వివాదాల్లో ఉండగా ఆయ న ఏ విధంగా శంకుస్థాపన చేశాడని అమర్నాథ్ ప్రశ్నించారు. అలాగే రామా యపట్నం పోర్టుకి ఎటువంటి క్లియరె న్సు రాకపోయినా, 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్ర బాబు ఏ విధంగా శిలాఫలకం వేశారని ఆయన నిలదీశారు.

# ఈ వారంలో బంగాళాఖాతంలో తుఫాన్

**న్యూఢిల్లీ**

ఈ నెల 6వ తేదీ తర్వాత బంగాళాఖాతంలో తుపాను ఏర్పడేందుకు పరిస్థితులు అన ుకూలంగా ఉన్నాయనిఐఎండీ వెల్లడించింది. ఈ నెల 6న ఆవర్తనం తరువాత 8వ తేదీ నాటికి అల్పపీడనంగా మారే అవకాశం. క్రమంగా బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుంది. ఎండలు మండిపోయే నడి వేసవిలోనూ అప్పుడప్పుడు తుపానులు సంభవిస్తుండడం తెలిసిందే. మరికొన్నిరోజుల్లో బంగాళాఖాతంలో తుపాను ఏర్పడనుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. మే 6వ తేదీన బంగాళా ఖాతంలో తుపాను ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని వివరించింది. మే 6న ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని, ఆ తర్వాత 48 గంటల్లో అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ పేర్కొంది. అయితే, ఈ తుపాను పయనం ఎటువైపు, దీని ప్రభావం ఏ రాష్ట్రాలపై ఉంటుందన్నది ఇంకా స్పష్టత రాలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే విస్తారంగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. భానుడి భగభగల నుంచి సామాన్యుడికి ఊరట కలుగుతున్నప్పటికీ, రైతులకు మాత్రం తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పలు ప్రాంతాల్లో పంటలు తడిసి పాడైపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి .

# విద్యాశాఖ పై సమీక్ష

**హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వర్క్ బుక్స్ ను, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తీసుకున్న గొప్ప నిర్ణయమిదని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విద్యాశాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 24 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలిపారు. వర్క్ బుక్స్ ను, నోటు పుస్తకాలను పాఠశాల ప్రారంభమయ్యే నాటికి అందజేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులందరికీ బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలను పాఠశాల పునః ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పాఠ్య పుస్తకాల పంపిణీ కోసం 132 కోట్లు ఖర్చు చేయగా రానున్న విద్యా సంవత్సరానికి గాను 200 కోట్లు వెచ్చించి పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. దాదాపు 150 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్ ను పాఠశాల పునః ప్రారంభం నాటికి అందేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జూన్ 12వ తేదీ నుంచి పాఠశాల పునః ప్రారంభమవుతున్నందున బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో స్థానిక శాసనసభ్యులను, ప్రజాప్రతినిధులను భాగ్యస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ, పాఠ్య పుస్తకాల పంపిణీ, యూనిఫామ్ లను విద్యార్థులకు అందజేసే విధంగా కార్యక్రమాల్ని రూపొందించాలని అధికారులకు సూచించారు.
శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలల్లో హాజరయ్యే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆహ్వానించాలని మంత్రి సూచించారు. పాఠశాల పునః ప్రారంభం రోజున పాఠశాలల్లో పండగ వాతావరణం కల్పించాలని మంత్రి ఆదేశించారు. మన ఊరు – మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను జూన్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పాఠశాల విద్య సంచాలకులు, శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## హీరో విక్రమ్‌కు ప్రమాదం

**చెన్నై:**
హీరో విక్రమ్‌కు ప్రమాదం జరిగింది. పా రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'తంగళన్' మూవీ షూటింగ్‌లో ఆయన ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడ్డారని, దీంతో ఆయన పక్కటెముకులు విరిగాయని తెలిసింది. ప్రమాదం వార్త తెలియగానే షూటింగ్ సిబ్బంది హుటాహుటిన ఆయన్ను హాస్పిటల్‌కు తరలించారు. విక్రమ్ ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విక్రమ్ ఇటీవలే 'పొన్నియెన్ సెల్వన్' మూవీ సీరిస్‌తో హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. ప్రమోషన్స్ పూర్తి కావడంతో ఆయన కొద్ది రోజుల కిందటే తిరిగి షూటింగ్స్‌లో బిజీ అయ్యారు. ఇంతలోనే ఇలా జరగడంతో చియాన్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు.

## బాధితురాలు లక్ష్మీదేవికి అండగా ఉంటాం

**బద్వేలు**
బద్వేల్ పట్టణంలోని విద్యానగర్లో వైకాపా నాయకుడు కార్యకర్తల దాడిలో ఇంటిని కోల్పోయిన బాధితురాలు పి లక్ష్మీదేవికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకురాలు కే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు వారు బాధితురాలని పరామర్శించారు ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మీదేవి సమస్యలు అడిగి తెలుసుకున్నారు వైకాపా నాయకులు పట్టపగలు ఇంటిని ధ్వంసం చేసి సామాన్లు బయటపడేసి గంద్రగోళం చేశారని వారు ఆరోపించారు వైకాపా నాయకులు కార్యకర్తలు లక్ష్మీదేవి సంబంధించిన విలువైన వస్తువులు తీసుకువెళ్లిన పోలీసులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు ఈ విషయాన్ని తాము తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకుపోయినట్లు వారు తెలిపారు వైకాపా నాయకులు కార్యకర్తలు చేస్తున్న ఆగడాలు ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన విధంగా బుద్ధి చెప్తారని వారు పేర్కొన్నారు

## కేధార్ నాధ్ యాత్రలో చిక్కుకున్న విశాఖ యాత్రికులు

**విశాఖపట్నం**
కేదార్ నాథ్ యాత్రకు వెళ్లి న విశాఖ వాసులు కేదార్ నాథ్ లో మంచులో చిక్కుకున్నారు.కేధార్ నాధ్ లో తీవ్రంగా కురుస్తున్న మంచుతో శ్వాస అందక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కున్నారు. కేదార్ నాథ్ యాత్రంలో మొత్తం 150 మంది తెలుగువారు ఉన్నారని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ప్రతికూల వాతావరణంతో కేదార్ నాథ్ యాత్రను అధికారులు నిలిపివేశారని విశాఖ వాసులు అంటు న్నారు. మంచు వర్షంతో తెలుగు యాత్రికులు ఇక్కట్లు ఎదుర్కొంటు న్నామని వారు అంటున్నారు. అధికా రులు యాత్రికులను గుర్రాలపై సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు చెబుతు న్నారు.విశాఖ నుంచి వెళ్లిన యాత్రి కుల ఆరోగ్య పరిస్థితిపై వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు

# 'మళ్ళీ పెళ్లి' మే 26న విడుదల



నవరస రాయ డా. నరేష్ వి.కె గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్ట్ 'మళ్ళీ పెళ్లి' హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ కథానాయిక. మెగా మేకర్ ఎంఎస్ రాజు రచన దర్శకత్వం వహిస్తున్నారు. విజయ కృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీనిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఫస్ట్ లుక్, గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. మళ్లీ పెళ్లి వేసవిలో మే 26న విడుదల కానుంది. విడుదల తేదీ పోస్టర్‌లో నరేష్ , పవిత్ర లోకేష్ తమ అనురాగ బంధాన్ని పంచుకున్నారు. పోస్టర్‌లో ఒకరినొకరు ప్రేమగా కౌగిలించుకుంటూ కనిపించారు.సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఎంఎన్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, జునైద్ సిద్ధిక్ ఎడిటర్. అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, భాస్కర్ ముదావత్ ప్రొడక్షన్ డిజైనర్.జయసుధ, శరత్‌బాబు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో వనిత విజయకుమార్, అనన్య నాగెళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు.




# విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కలయికలో సితార ఎంటర్ టైన్మెంట్స్



యువ సంచలనం విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించనున్న సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండ కెరీర్ లో 12వ సినిమాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "ఈ సినిమాని అధికారికంగా ప్రకటిస్తూ విడుదల చేసిన పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. కేవలం ప్రకటన పోస్టర్ తోనే అంచనాలు ఏర్పడేలా చేసిన ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.

పలువురు ప్రముఖుల సమక్షంలో బుధవారం (3-5-2023)ఉదయం 11:16 కి హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోస్ లో 'ఎఆ12' చిత్ర ప్రారంభోత్సవం జరిగింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ(చినబాబు) తన చేతుల మీదుగా స్క్రిప్ట్ ని చిత్ర బృందానికి అందజేశారు. ముహూర్తపు షాట్ కి ప్రగతి ప్రింటర్స్ ఎండీ శ్రీ పరుచూరి మహేంద్ర కెమెరా స్విచాన్ చేయగా, హానరరీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ సౌత్ కొరియా శ్రీ చుక్కపల్లి సురేష్ క్లాప్ కొట్టారు.

గతంలో గౌతమ్ తిన్ననూరి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'జెర్సీ' చిత్రం కోసం జతకట్టారు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్ళు రాబట్టి ఘన విజయం సాధించింది. 'జెర్సీ' సినిమా ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డు కూడా గెలుచుకుంది. ఇప్పుడు ఈ ప్రతిభకు, అతి కొద్ది కాలంలోనే దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న విజయ దేవరకొండ తోడయ్యారు. అభిమానుల, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది.

ఈ చిత్రంలో విజయ్ సరసన నాయికగా శ్రీలీల నటిస్తున్నారు. తన అందం, అభినయం, నాట్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస సినిమాలతో దూసుకుపోతున్న ఈ యువ తార మొదటిసారి విజయ్ తో జోడీ కడుతున్నారు. ఇక 'జెర్సీ'లో తన సంగీతంతో కట్టిపడేసిన అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. 'జెర్సీ'తో జాతీయ అవార్డును అందుకున్న నవీన్ నూలి ఎడిటర్ గా పని చేయనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా గిరీష్ గంగాధరన్, ఆర్ట్ డైరెక్టర్ గా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. ఇలా ఎందరో ప్రతిభావంతులు కలిసి పని చేస్తున్న ఈ సినిమా షూటింగ్ జూన్ నుండి ప్రారంభం కానుంది.

# సరిగమ సౌత్ చేతికి ఖుషీ ఆడియో రైట్స్



విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తోన్న సినిమా 'ఖుషీ'. సెన్సిబుల్ మూవీ మేకర్ గా పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ లో సినిమా అన్నప్పుడే అందర్లోనూ ఆసక్తి కలిగింది. పైగా శివ నిర్వాణతో సమంత మజిలీ వంటి సూపర్ హిట్ మూవీలో నటించి ఉంది. దీనికి తోడు టైటిల్ కూడా ప్లస్ కావడంతో ఖుషీ మొదలైనప్పటి నుంచీ టాక్ ఆఫ్ ద టాలీవుడ్ గానే ఉంది. అందుకే కాస్త ఆలస్యమైనా సినిమాపై క్రేజ్, అంచనాలు తగ్గలేదు. అందుకు ఉదాహరణ ఈ మూవీ ఆడియో రైట్స్ కు వచ్చిన క్రేజ్. ఇంకా ఒక్క పాట కూడా విడుదల కాకుండానే ఖుషీ మూవీ ఆడియో రైట్స్ కు భారీ గా పోటీ రావడం విశేషం. ఈ పోటీలో ఆడియో రైట్స్ ను 'సరిగమ సౌత్' కంపెనీ ఫ్యాన్సీ రేట్ కు కొనుగోలు చేసింది. ఇది తమ చిత్రానికి తొలి విజయంగా భావిస్తోంది మూవీ టీమ్.బ్యూటీఫుల్ లవ్ స్టోరీగా రాబోతోన్న ఖుషీ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతాన్ని అందించాడు. పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ గా తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, మళయాల, హిందీ భాషల్లో సెప్టెంబర్ 1న ఈ మూవీని రిలీజ్ చేయబోతున్నారు.

తారాగణం : విజయ్ దేవరకొండ, సమంత, జయరాం, సచిన్ ఖేద్కర్, మురళీ శర్మ, వెన్నెల కిశోర్, లక్ష్మి, రోహిణి, అలీ, రాహుల్ రామక్రిష్ణ తదితరులు..

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950